వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 30, మార్చి, 2023 | 16 పేజీలు


## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 2లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 22





వేతన బకాయిల చెల్లింపుల్లో సర్కార్ దొంగాట

19వేల మంది విద్యావాలంటీర్ల ఆకలి కేకలు

బడ్జెట్ ఇస్తారు-చివరి నిముషంలో లాగేస్తున్నారు

చిరుద్యోగుల కడుపు నింపేందుకు ఐదురోజులే మిగిలుంది

# నయవంచన

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:

వారెంత..? పాపం వారి జీత మెంత..? ఎప్పుడో మూడేళ్ళక్రితం వాళ్ళకివ్వాల్సిన ఓ మూడు మాసాల గౌరవవేతన బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం ఆడుతున్న నాటకం అమానవీయంగా ఉన్నది. ఆ అభాగ్యులు విద్యావాలంటీర్లు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 18వేల పైచిలుకు ఈ చిరుద్యోగులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతుండగా., సర్కార్‌కి కనీస కనికరం లేకపోవడం బాధాకరం. లోతుల్లోకి వెళ్ళి విశ్లేషిస్తే కన్నీళ్ళాగవు. పెద్దపెద్ద కాంట్రాక్టర్లు తాము చేసిన సివిల్ వర్కులకు బిల్లులు తీసుకోకుండా ఆగుతారా ? ఒక్క రూపాయి తగ్గినా విలవిల్లాడిపోతారే. మరి ఈ స్వచ్ఛంద సన్నకారు నిరుపేదలు చేసిన పాపమేమిటో సర్కార్‌తో పాటు సభ్య సమాజం కూడా గమనించాలి. 2లో...



## సర్వే ఎప్పుడో పరిహారం ఎన్నడో?



**ఆందోళనలో పంట నష్ట పోయిన రైతులు**

ప్రభాతవార్తప్రతినిధి,మహబూబాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఏలాంటి పంటనష్ట పరిహారం ఇచ్చిన దాఖలాలు లేవు. కాని ఈసారి వచ్చిన అకాలవర్షాలకు మిర్చి మొక్కజోన్న ఇతర, మామిడితోటలకు తీవ్రంగా నష్టం జరగటంతో స్వయంగా ఈనెల 23న సిఎం స్వయంగా ఖమ్మం మహబూబాబాద్ వరంగల్ జిల్లాలలో పంట నష్టంను పరిశీలిచడంతో పాటు నేరుగా రైతులతో మాట్లాడి ఎకరాకు 10వేలచోప్పున నష్టపరిహారం ప్రకటించిన విషయం విదితమే. ప్రభుత్వంకూడా నిదులను విడుదచేసింది.



16లో..

## జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు

సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు

నంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాల సైతం యదేచ్ఛగా రవాణా

సెలవు దినాలలో మరీ ఎక్కువగా తవ్వకాలు

చూసీ చూడనట్లు వదిలేస్తున్న సంబంధిత శాఖల అధికారులు

అందరి అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలలా విరాజిల్లుతున్న మట్టి వ్యాపారం

మైనింగ్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా ఫలితం శూన్యం



16లో..

## కలుషితనీరు తాగి కూలీలకు అస్వస్థత



16లో..

కేయూ పరిపాలన భవనంపై

## విద్యార్థుల దాడి

పోలీసులు విద్యార్థుల మధ్య తోపులాట



16లో..

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త : కేయూ పరిపాలన భవనంపై బుధవారం విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులుపెద్దఎత్తున దాడిచేసి అద్దాలను, పూలకుండీలను పూర్తిగా ధ్వంసంచేశారు.

# నయవంచన

(మొదటి పేజీ తరువాయి..)

## వేతన బకాయిల చెల్లింపుల్లో మూడేళ్ళుగా నయవంచన

ఇది కరోనా కల్లోలంనాటి మాట. 2020 సంవత్స రం మార్చి 24 సాయంత్రం నుంచీ దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ వచ్చిపడ్డ విషయం తెలియంది కాదు. అప్పటికి మూడు మాసాల నుంచీ అంటే జనవరి- 2020, ఫిబ్రవరి-2020, అలానే మార్చి నెల., ఈమూడు మాసాల గౌరవ వేతన బకాయిలను, రాష్ట్రంలోని విద్యావలెంటీర్లకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నది. ఒక్కొక్కరికి నెలకు రూ.12000. ఐతే కోవిడ్ సంక్షోభంతో ఆ సమయంలో వీటిని ఇవ్వడానికి వీలుకాక పెండింగ్‌లో ఉంచారు. తెలంగాణా వ్యాప్తంగా ఈ బకాయిల విలువ రూ.60 కోట్ల పైమాటే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకూ చూసుకుంటే.,భద్రాచలం సబ్‌ట్రెజరీ పరిధిలో రూ.25లక్షల36వేల338, మణుగూరు కింద రూ.28లక్షల 72వేల791, కొత్తగూడెం రూ.33లక్షల 90వేల411, ఇల్లందు రూ.21లక్షల 22వేల242, అశ్వారావుపేట సబ్‌ట్రెజరీ కింద రూ.39లక్షల33వేల 912.,మొత్తం కలిపి రూ.ఒక కోటి48లక్షల 55వేల 694 లు చెల్లించాలి. ఐతే 2021-2022 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఏం చేసిందంటే.,ఈ మొత్తం బకాయిలను ఆ సంవత్సరపు బడ్జెట్‌లో పెట్టింది. ఇంకేముంది తమకు కాస్త ఊరట వస్తుందనుకున్న ఈ వాలెంటీర్లకు చివరికి నిరాశేమిగిలింది. 2021 మార్చి నెలలో వీటికి సంబంధించి సంబంధిత మండల విద్యాధికారులను బిల్లులు చేయమన్నారు. ఆమేరకు డ్రాయింగాఫీసర్లు ట్రెజరీలకు ఫైళ్ళు పంపడం, మార్చి నెల చివరిదాకా " ఎవైటింగ్ ఫర్ గవర్నమెంట్ అప్రూవల్ " అంటూ ట్రెజరీల్లో ఆ బిల్లులు పాస్‌కాకుండా హోల్డ్‌లో ఉంచటం.,మార్చి 31 వ తారీఖు అర్ధరాత్రికి "బడ్జెట్ లాప్స్" అయి..,"క్యాన్సిల్డ్‌బై డిటీఓ" అంటూ రిమార్కులు చూపించి దగా చేయడం. ఇదీ మొదటి సంవత్సరపు సర్కార్ నిర్వాకం. మళ్ళీ 2022-2023 ఆర్థిక సంవత్సరం ప్రస్తుతం మరో వారం రోజుల్లో ముగిసిపోతుండగా.,ఇప్పుడూ అదే తంతు. బాధితులంతా మధ్యలో ఆర్థికమంత్రిని కూడా కలిసి మొరపెట్టుకుంటే ఈ సారీ బడ్జెట్‌లో పెట్టారు. ఆర్‌సి నెంబర్: 1313/ఎవై/ఈఎస్‌టిటి/ డబ్ల్యుఎస్/2019/ - జిల్లా విద్యాశాఖాదికారి వారి ప్రొసీడింగ్ తేది: 10.10.2022 ద్వారా కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని మండలాలకూ బడ్జెట్ కాపీలను అధికారికంగా పంపించారు. ఈ క్రమంలో ఎంఈఓల్ని బిల్లులు చేయమన్నారు. వారు తయారుచేసి ట్రెజరీకి పంపారు.

అదే పాత పాట. "ఎవైటింగ్ ఫర్ గవర్నమెంట్ అప్రూవల్" అంటూ పక్కనపెట్టారు. ఎప్పటిలానే ఇహనోరేపో ఈ బిల్లులను పాస్‌చేసి, పేద విద్యావలెంటీర్లను ఆదుకుంటారో.,లేక పోయినసారి మాదిరే మార్చి-31వ తేదీ అర్ధరాత్రి చావుకబులు చల్లగా చెప్పి, "మీ బడ్జెట్‌ని నిలువునా మింగేశామంటూ" లాప్స్‌చేసేస్తారోనని ఆందోళన పడుతున్నారు వారంతా. ఈ గడువు ముగియడానికి ఇక కేవలం ఐదు రోజులే మిగిలి ఉన్నది. వలెంటీర్లందరిలోనూ ఇప్పుడితే టెన్షన్. ఆ బకాయిల మీద ఈ కుటుంబాలెన్నో ఆశలు పెట్టుకున్నాయి. ఇప్పుడు చెప్పండి.,దీన్ని నయవంచన కాక మరేమంటారో ? డబ్బులిచ్చేదుంటే ఇస్తామనాలి. లేకపోతే వల్లకాదని చెప్పేయాలి. ఈ విధంగా బబ్జెట్ ఆశచూపించడం.,చివరి నిముషం దాకా ఊరించడం., అన్నం కంచాన్ని కాలితో తన్నేసిన చందంగా నోటికాడ కూడు లాగేయడం. జరిగిన ఈ కథని చదువుతుంటే సగటుమనిషికెవ రికైనా కడుపు తరుక్కుపోతుంది. ఇప్పుడైనా సర్కార్ పెద్దమ నసు చేసుకోవాలి. ఈ 31 రాత్రికి ఆ నిధులను దారిమళ్ళిం చకుండా పుణ్యంకట్టు కుంటే వారి ఉసురు తగలకుండా ఉంటుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**తొర్రూరు రూరల్, మార్చి29, ప్రభాతవార్త**

గ్రామల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఇటీవల దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జాతీయ పంచాయతీ పురస్కారాల్లో భాగంగా మండలంలోని అమ్మాపురం గ్రామపంచాయతీకి జిల్లాస్థాయిలో ఒకటి, మండలస్థాయిలో ఆరు అవార్డులు సాదించినందున బుధవారం ఆగ్రామ సర్పంచ్, కార్యదర్శులు కడెం యాకయ్య, శ్రావణిలను అభినందించి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశానికి సిఎం ఎంతో గ్రామానికి సర్పంచ్ కూడా అంతేనని పెర్కొన్నారు. సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లెప్రగతి కార్యక్రమాలతో గ్రామాలు స్వచ్ఛతగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఫ్లొర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపివో గౌస్, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## ఈనెల 31న వరంగల్ జిల్లా బిజెపి కార్యాలయం ప్రారంభం

### ముఖ్య అతిదులుగా బిజెపి జాతీయ అధ్యక్షులు జిపి నడ్డా

### ఏర్పాట్లు సిద్ధం చేసిన వరంగల్ జిల్లా బిజెపి నాయకులు



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 29:**

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయం ప్రారంభించాడానికి బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా 31న వరంగల్‌కు రానున్నారు. ఈ సంధర్భంగా వరంగల్ జిల్లా బిజెపి నాయకులు బుధవారం జిల్లా కార్యలయంను సధర్శించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాలతో వరంగల్ జిల్లా పరిది ధర్మారంలో జిల్లా పార్టీ కార్యాలయం నిర్మించడం జరుగుతుంది. ఈ నెల 31న బిజెపి అఖిల భారత అధ్యక్షులు జెపి నడ్డా చేతుల మీధుగా వర్చువల్‌గా ప్రారంభించడం జరుగుతుంది. 31న ఉదయం 6:30కి నవగ్రహ పూజ గణపతి హోమాలతో శాస్రోక్తంగా ప్రారంభించడం జరుగుతుంది. జిల్లాలోని ప్రజలు ఈ విజ్ఞప్తిని స్వీకరించి ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జిల్లా ఇంచార్జి శ్రీనివాస్ గౌడ్ పాల్గొంటారు. ఈ ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీదర్, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ కుసుమ సతీష్ బాబు. ప్రధానకార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యాక్షులు కనుకుంట్ల రంజిత్, కిసాన్ మోర్చా నాయకులు మల్లాడి తిరుపతి రెడ్డి, పెల్లి రాజేశ్వర్‌రావు, ప్రచార కార్యదర్శి భైరి శ్యాంసుందర్, కలువల త్రిలోక్, ఒంటెల ప్రసాద్, కారంపొడి ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 29:**

మండల కేంద్రంలో మండల పార్టీ కోఆర్డినేటర్ మహ్మద్ నాసూర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సీనియర్ నాయకులు సోరుపాక రాజు కార్యకర్తలు పార్టీ జెండా ఆవిష్కరిచారు. ఈ సంధర్భంగా మండల పార్టీ కోఆర్డినేటర్ మహ్మద్ నాసూర్ మాట్లాడుతూ స్వర్గీయ సందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 41 వసంతాలు అవుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజలే దేవుల్లు సమాజమే దేవాలయం అనే నినాదంతో ఆవిర్భవించిని తొమ్మిది నెలల్లోనే అదికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకు పోయిన మహనీయుడని, టిడిపితోనే రాజకీయంగా విప్లవాత్మకంగా మార్పులు మొదలయ్యాయని ఆ ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. మహిళా అభ్యున్నతికి ఆస్థిలో సమాన వాటా ఆయన ఇంటినుండే ప్రారంభించి చరిత్రలో నిలిచారని ఉమ్మడి తెలుగు రాష్రాల ప్రజలకు ఎన్‌టిఆర్ ఆరాధ్యుడుగా వెలుగొందున్నారని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కార్యకర్తలు పాటుపడాలి

### మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి



**ఐనవోలు, మార్చి29, ప్రభాతవార్త**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ముల్కలగూడెం, నర్సింహుల గూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మే రకు నాయకులతో పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామాల సమస్యలను వంద ఓట్ల ఇంచార్జీలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పలు అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో జడ్పీవైస్ ఛైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఉస్మాన్‌అలీ,వైస్ ఎంపీపీ తంపుల మోహన్, నందనం సొసైటీ వైస్ ఛైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,మల్లన్న ఆలయ మాజీ ఛైర్మన్ మునిగాల సమ్మయ్య, సొసైటీ వైస్ ఛైర్మన్ మాదాసు బాబు,ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, నాయకులు వడిచర్ల శ్రీనివాస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు సింగారపు భాస్కర్,దుప్పెల్లి కొమురయ్య, పల్లకొండ సురేష్, అబ్బాస్‌అలీ, రైతు విభాగం అధ్యక్షులు రాఘవులు, మహిళా విభాగం అధ్యక్షురాలు దేవికారెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జి గూబ అరుణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు మరుపట్ల నరేష్, సర్పంచ్ సునిత, స్తానిక ఎంపీటీసీ పోలేపల్లి సరిత శంకర్‌రెడ్డి,ఎంపీటీసీ కొత్తూరి కల్పన మధుకర్,ఉప సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, రమేష్, మండల కో-ఆప్షన్‌మెంబర గుంశావలీ, కట్కూరి బాబు, జక్కుల రాజు, సతీష్, యాకయ్య, సదానందం, రామకృష్ణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తమ భూమి తమకు ఇప్పించాలని వినతి

### అక్రమంగా పట్టా చేసుకొని రైతుబంధు తీసుకుంటూ దౌర్జన్యం

**ఐనవోలు,మార్చి29,ప్రభాతవార్త**

పంతిని గ్రామంలో వారసత్వంగా వస్తున్న తమ భూమిని అదే గ్రామానికి చెందిన గద్దల బాబు అక్రమంగా పట్టా చేసుకొని రైతుబంధు డబు ్బలు తీసుకుంటూ దౌర ్జన్యానికి పాల్పడుతున్నాడని నస్కూరి చేరాలు,బరిగెల రాములు,జన్ను యాకయ్య,ఐలపాక బిక్షపతి,జన్ను రమేష్‌లు డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌కు బుధవారం వినతి పత్రాలుఅందజేశారు.పంతిని గ్రామ శివారులో సర్వే నెంబర్ 591,బి2లో 1-19 గుంటలు,593బి,593లో 1-03గుంటలు,గత సర్వే నెంబర్లు 587,2,1బి, 587,1,9లో 1-30గుంటల భూమికి సంబందించి ఆంధ్రప్రదేశ్ పాసుపుస్తకంతో పాటు పాత పహాణిలు ఉన్నాయని ప్రస్తుతం అట్టి భూములను తామే సాగు చేసుకుంటున్నామని వినతిపత్రాల్లో వారు పేర్కొన్నారు.అట్టి భూమిని తమకు తెలియకుండా గద్దల బాబు అక్రమంగా పట్టా చేయించుకొని రైతుబంధు డబ్బులు తీసుకుంటున్న ఆయనను పలుమార్లు గ్రామ పెద్ద మనుషుల వద్దకు పిలిపించినప్పటికీ తిరిగి తమపైనే దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని వివరించారు.సదరు వ్యక్తి పేరుపై ఉన్న పట్టాను రద్దు చేసి తమకు పట్టాలు ఇవ్వాలని వారు వేడుకున్నారు.



## పోలీసు సిబ్బంది వసతి సౌకార్యలపై పెదవి విరుపు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

జగధభిరాముడి కళ్యాణ మహోత్సవం, పుష్కర మహాపట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణ సందర్భంగా మూడంచల భద్రత కల్పించే నేపధ్యంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 2 వేల మంది పోలీసు శాఖ సిబ్బందికి భద్రాచలంలో విధులు నిర్వహించాల్సిందిగా ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 28,29 తేదీలలో విధులు కేటాయించిన పోలీసు సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి భద్రాచలం చేరుకుని స్థానిక పోలీసు స్టేషన్‌లో రిపోర్ట్ చేశారు. అయితే ఇంత భారీ స్థాయిలో వచ్చిన సిబ్బందికి వసతి సౌకర్యం కల్పించడంలో గతంలో పనిచేసిన అధికారుల సూచనలు పరిగణలోకి తీసుకోకపోవడంతో విధులు నిర్వహించే రామాలయం ప్రాంతం నుండి సుమారు కిలో మీటర్‌పై బడి ఉన్న ఫంక్షన్ హాల్‌లో వసతి సౌకర్యం కల్పించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన పోలీసు సిబ్బంది (మెన్స్) భోజనం కొరకు స్థానిక పోలీసు స్టేషన్‌కు రావడం అక్కడ నుండి వసతి ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాలుకు చేరుకోవడానికి సమయం తీసుకోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో రామాలయం, స్థానిక పోలీసు స్టేషన్‌కు పరిసర ప్రాంతాలలో వసతి కల్పించడం ద్వారా ఇటు భోజనాలకు గాని, విధులకు హాజరవ్వడానికి గాని సౌకర్యంగా ఉండేది. నేడు వసతిని పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేయడం వల్ల సిబ్బంది అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, రాకపోకలకు ఆటోలకు భారీ స్థాయిలో ఖర్చు పెట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత స్థాయి సిబ్బందికి రామాలయ పరిసర ప్రాంతాలలోను లాడ్జీల్లో ప్రత్యేక గదుల్లో వసతి సదుపాయాలు కల్పించడం, సిబ్బందిని వేరు చేసి చూడడంపై అనేకమంది సిబ్బంది పెదవి విరుస్తున్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### -వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

*మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త*

పదొవతరగతి పరీక్షలు పకడ్భందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియోకాన్ఫరెన్స్ హాల్లో హైద్రాబాద్ నుండి పదవతరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ, విద్యాశాఖ సంచాలకులు దేవసేనతో కలసి జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించినందుకు అభినందిస్తూ ఏప్రిల్ 3నుండి 13వరకు జరిగే పదవతరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పది పరీక్షల్లో గతంలో ఉన్న 11పేపర్లను ప్రస్తుతం 6పేపర్లకు కుదించామని దినిపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో





విద్యార్థుల రవాణ కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు హాల్‌టికెట్‌లు వెబ్‌సైట్‌నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. నిరంతర విద్యుత్‌సరఫరాకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటికి మౌళికవసతులు కల్పించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ.. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ విషయంలో ఎమైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్‌రూం నెంబర్‌లు 9849761012, 7995087625నెంబర్లకు కాల్‌చేయాలని ప్రచారం చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు హాల్‌టికెట్‌లు జారీచేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. విద్యార్ధిని విద్యార్థులు పరీక్షకేంద్రాలకు 30నిమిషాల ముందుగా రావాలని సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్, విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా ఉపవైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఉమాగౌరీ, ఏఎస్‌పి చెన్నయ్య, పోస్టల్ పర్యవేక్షకులు రామచందర్, ఆర్టిఏ అధికారి రమేష్‌రాథోడ్, సబందిత అధికారులు పాల్గొన్నారు.

## యూట్యూబ్ లింకులు ఓపెన్ చేస్తున్నారా.. జాగ్రత్త

### -జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

*మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త*



అపరిచిత వ్యక్తులు పంపే యూట్యూబ్ లింకులు ఓపెన్ చేస్తే మీరు సైబర్ నెరగాళ్ల వలలో పడినట్లేనని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో టెలిగ్రాం, ఫెస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్‌మీడిలలో అపరిచత వ్యక్తులు పరిచయం పెంచుకొని సైబర్‌నేరాలకు పాల్పడుతున్నారన్నారు. వివిధ మాద్యమాల ద్వారా పంపించే యూట్యూబ్ లింకులను ఓపెన్‌చేసి దానిలో వీడియోను లైక్, కామెంట్‌తో పాటు షేర్ చేస్తే ఒక్కొలైక్‌కు రూ.50, కామెంట్‌కు రూ.100, షేర్‌కు రూ.200 ఇస్తామని ఆశచూపి మొదట్లో కొంత డబ్బులు వచ్చేవిధంగా చేసి తర్వాత ఇన్వెస్టిమెంట్‌వైపు ఆహ్వానించి తొలుత లాభాలఆశ చూపి ఆ తర్వాత పెట్టిన పెట్టుబడికి టాస్క్‌లు ఉన్నాయంటూ చెబుతూ వీరిదగ్గరి నుండి అధికమొత్తంలో డబ్బులు లాగుతున్నారని అన్నారు. ఎవరుకూడా తెలియని లింకులు ఓపెన్‌చేసి మోసగాళ్ల వలలో పడొద్దని సూచించారు. ఇలాంటి నేరాలు ఎవరికైనా జరిగితే వెంటనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్ లేదా హెల్ప్‌లైన్ నెం.1930 లేదా డయల్ 100కి కాల్‌చేసి దగ్గర్లో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో సంప్రదిస్తే వారి ఖాతా లావాదేవిలను నిలిపివేసి మన సొమ్ము మనకు వచ్చే అవకాశం ఉంటుందని ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు.

## జిల్లాస్థాయి కృత్యమేళ



*మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త*

జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కృత్యమేళ స్థానిక బాలికల ప్రాధమిక పాఠశాలలో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ట్రైనీ కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ.. తన నాలుగోతరగతిలో ఉపాద్యాయులు ఎవిధంగా బోధించారో గుర్తుచేసుకున్నారు. అనంతరం ఉపాద్యాయులు ప్రదర్శించిన బోధన అభ్యసన పరికరాలను పరిశీలించి అవి ఎలా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ.. ఉపాద్యాయులు ప్రతిదినం పాఠశాలలో విద్యార్థులకు వినూత్నంగా బోధిస్తూ బోధన అభ్యసన పరికరాలు ఉపయోగిస్తూ పునాది అభ్యసనం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. కృత్యమేళ కార్యక్రమంలో నాణ్యత విద్య కంట్రోలర్ బుచ్చయ్య, ఏసిజి శ్రీరాములు, ప్రధానోపాద్యాయులు హల్యానాయక్, రిసోర్స్ పర్సన్ ప్రవీణ్, మహేష్, సారంగం, రమేష్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీల్లో గెలుపొందిన ఆయా పాఠశాలల ఉపాద్యాయులకు మొదటి, రెండవ బహుమతులను అందజేశారు.

## మిరప ఆయిల్ కర్మాగారాన్ని నిర్మించొద్దు



*డోర్నకల్, మార్చి29, ప్రభాతవార్త*

మిరప ఆయిల్ కర్మాగారాన్ని నిర్మించొద్దని గ్రామస్థులు అడ్డుకున్న సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని తొడేళ్లగూడెం గ్రామశివారులో నిర్మిస్తున్న ఆయిల్ కర్మాగారం వల్ల తమ ఆరోగ్యాలు చెడిపోతాయని కర్మాగారాన్ని ఇక్కడ నిర్మించోద్దని గ్రామస్థులు తెగెసి చెబుతున్నారు. అధికారులు, ఫ్యాక్టరీ యజమానులు సంయుక్తంగా జరిపిన చర్చలు కూడా విఫలం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆర్డివో కొమురయ్య, ఉద్యానవన జిల్లా అధికారి సూర్యనారాయణ, ఎంపిఇవో అపర్ణ, సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో భర్త చేతిలో భార్య, కూతురు హతం

*భూపాలపల్లి రూరల్, మార్చి29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బుధవారం సాయంత్రం దారుణ సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల మూలంగా కట్టుకున్న భార్యను, కన్న కూతురును అతిదారుణంగా గొడ్డలితో నరికి చంపిన సంఘటన భూపాలపల్లి మండలం వేశాలపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వేశాలపల్లి గ్రామానికి చెందిన ఎలగంటి రమణాచారి అనే వ్యక్తి తన భార్య రమాదేవి (38), కూతురు చందన (17)లను బుధవారం సాయంత్రం గొడ్డలితో నరికి చంపాడు. ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన చందనను సైతం విచక్షణ రహితంగా గొడ్డలితో నరకటం గ్రామంలో కలకలం నెలకొంది.

# గంజాయి ముఠా అరెస్ట్

### - 1.20 విలువైన గంజాయి పట్టివేత

- నాలుగుసెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం-డీసీపీ సీతారాం

*జనగామ, మార్చి29 ప్రభాతవార్త :*

ఇతర రాష్ట్రాల నుంచి జనగామ జిల్లాలో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న గంజాయి ముఠాను వెస్ట్‌జోన్ జనగామ డివిజన్‌పోలీసులు చేధించడం జరిగిందని డీసీపీ సీతారాం తెలిపారు. బుధవారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయి ముఠా వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాల నుంచి వరంగల్‌కి గంజాయిని సరఫరా చేస్తూ వివిధ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు గంజాయి సరఫరా చేస్తు అక్రమంగా సంపాదిస్తున్న సమాచారాన్ని నర్మెట పోలీసులు గుర్తించి ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మంగళవారం నర్మెట మండలకేంద్రంలో సీఐ నాగబాబు తన సిబ్బందితోపెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండలకేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్‌పంపు వద్ద ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడాన్ని సీఐ గుర్తించి వారి దగ్గర సోదాలు చేయగా వారివద్దనుంచి





పోలీసులకు ఒకలక్షా ఇరవైవేల నగదు విలవ గల ఆరుకిలోల గంజాయి, నాలుగుసెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం లభించింది. ఈ మేరకు పోలీసులు వారిని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా వారు ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి గంజాయిని తరలిస్తు వ్యాపారం చేస్తున్నట్లు ఒప్పుకున్నారని, దీంతో పోలీసులు వారిని బుధవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పర్చడం జరిగిందని డీసీపీ తెలిపారు. పట్టుబడిన గంజాయి ముఠాలో వరంగల్ జిల్లా కరీమాబాద్‌కుచెందిన కూకట్ల నిశాంత్, వరంగల్‌జిల్లా గోవిందరాజుల గుట్టకు చెందిన బొల్లి లక్ష్మణ్, భూపాలపల్లికి చెందిన మహ్మద్ అజార్, తొగరి నిఖిల్, మహబూబాబాద్ జిల్లా మడిపల్లికి చెందిన సిరబోయిన కృష్ణమూర్తి, చీకటి కిరణ్ ఆరుగురు ఉన్నారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు అమ్మినా పొందినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ నాగబాబు, ఎస్ఐ షేక్‌జానీపాషా, హెడ్‌కానిస్టేబుల్ గట్టయ్య, కానిస్టేబుళ్లు ధనుంజయ్, ప్రవీణ్, రహమాత్ అలీ, హమీద్,రాజు, రమేష్‌లను డీసీపీ అభినందించారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవ ఏర్పాట్లు



*మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త*

నేడు పట్టణంలోని గాంధీపార్కు వద్ద జరుగబోయే శ్రీరామనవమి ఉత్సవ ఏర్పాట్లను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం పరిశీలించారు. శ్రీరామనవమి ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్‌గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్‌వారికి, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, ఆలయ కమిటీ కార్యదర్శి మాలే నాగేశ్వర్‌రావు, మార్నేని వెంకన్న, గద్దె రవి, బోనగిరి గంగాధర్, వేంశెట్టి కిషోర్, రంజిత్, శ్రీను, జంగాల విజయ్, మార్కెట్ డైరెక్టర్ కత్తుల ఎలేందర్, మంగళపల్లి రాజ్‌కుమార్, ఓం నారాయణ, గోగుల రాజు, తేళ్ల శ్రీను, బాలు తదితరులు ఉన్నారు.

## విజ్ఞానము ఉత్తమ జీవితాన్ని అందిస్తుంది

*మంగపేట మార్చి29, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత విద్యా సంవత్సరంలో ఇంటర్(బైపీసీ)ఆంగ్ల మాధ్యమం మొదటి సంవత్సరంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి తన సత్తా చాటిన బండారు మరియకు ఎంసెట్ ధరఖాస్తు చేసుకోవడానికి వెయ్యి రూపాయలన ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య అందించారు. చదువు విజా ్ఞనముతో పాటు ఉత్తమ జీవితాన్ని అందిస్తుందని ఆయన అన్నారు.




# విద్యార్థులు లక్ష్యం దిశగా పయనించాలి

-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

-ఆకట్టుకున్న వివేకానంద వార్షికోత్సవ వేడుకలు

కాటారం, మార్చి 29, ప్రభాతవార్త




విద్యార్థులు లక్ష్యం దిశగా పయనించి ఉన్నతులుగా ఎదగాలని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రమైన గారెపల్లిలో గల వివేకానంద హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు రానున్న పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి కన్నవారి కలలతో పాటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థులు విద్యతో పాటు సామాజికంగా మంచి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అధికారులను, ప్రజాప్రతినిధులను, నాయకులను, ప్రముఖులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు, ట్రస్మ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమనేని సంపత్ రావు, పాఠశాల కరస్పాండెంట్ వలస వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్ధన్, ధన్వాడ ఎంపిటీసీ బోడ మమత-నరేష్, వార్డు సభ్యులు పసుల శంకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

మల్హర్‌రావు, మార్చి 29, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట గ్రామంలో గత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ నూకల మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు.

## చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

-సిడిపిఓ ఆర్.రాధిక

మల్హర్‌రావు, మార్చి 29, ప్రభాతవార్త



చిరుధాన్యాలతోనే పోషక విలువలు మెండుగా ఉండి సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడుతాయని సిడిపిఓ ఆర్.రాధిక అన్నారు. బుధవారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు చిరు ధాన్యాల పంటలపై, పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరస్వతి, వల్లెంకుంట సర్పంచ్ శనిగరం రమేష్, పంచాయతీ కార్యదర్శి కర్రకంటి నరేష్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, ఐకేపి మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సమీక్షా

పలిమెల(కాటారం), మార్చి 29, ప్రభాతవార్త



పలిమెల మండలకేంద్రంలో ఉపాధి హామీ పనులపై యంపిడిఓ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏపిఓ సునీత, ఈసీ శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, మదన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

పలిమెల(కాటారం), మార్చి 29, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా ఎదగాలని సిఆర్‌పిఎఫ్ 58బెటాలియన్ డి కంపనీ ఇంచార్జ్ సుబ్బరాజు, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, పలిమెల ఎస్ఐ అరుణ్ అన్నారు. బుధవారం పలిమెల పోలీస్ స్టేషన్‌లో సిఆర్‌పిఎఫ్ 58బెటాలియన్ డి కంపనీ ఆధ్వర్యంలో సివిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వికలాంగులకు ట్రై సైకిల్స్, మహిళలకు కుట్టు మిషన్లు, యువతకు సైకిళ్లను అందజేశారు. సిఆర్‌పిఎఫ్ 58బెటాలియన్ డి కంపనీ ఇంచార్జ్ సుబ్బరాజు, మహదేవపూర్ సిఐ కిరణ్, పలిమెల ఎస్ఐ అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిన్నయ్యపై వస్తున్న ఆరోపణలు వాస్తవం లేదు

-భీం సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి

పలిమెల(కాటారం), మార్చి 29, ప్రభాతవార్త



బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మీద వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని భీం సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. బుధవారం జవ్వాజి తిరుపతి మాట్లాడారు. ఎమ్మెల్యే అంటే గిట్టని వారు ఎవరో అకతాయిలు సృష్టించిన దుశ్చర్య అని అన్నారు. ఎమ్మెల్యే చిన్నయ్య ఎదుగుదలను చూసి ఓర్వలేని వారు కుట్రలో భాగంగానే అవాస్తవాలు ప్రచారం చేశారని అన్నారు. ఇకపై ఎమ్మెల్యే చిన్నయ్యపై అసత్యపు ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని జవ్వాజి తిరుపతి హెచ్చరించారు.

## ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

కాటారం, మార్చి 29, ప్రభాతవార్త



మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన గోగు తరుణ్(11) అనే విద్యార్థి బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల అందించిన వివరాల మేరకు..తరుణ్ తన తల్లి యశోధను టీవి రిఛార్జ్, సెల్‌ఫోన్ రిచార్జ్ చేపించమని అడిగాడు. ఈవిషయంలో తన తల్లి చేపించకపోవడంతో మనస్థాపానికి గురై తరుణ్ తల్లి తమకున్న పశువులను తీసుకొచ్చేందుకు వెళ్లిన సమయంలో క్షణికావేశానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తరుణ్ తండ్రి గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆకుటుంబం ఆశోకం నుండి బయట పడకముందే ఉన్న ఒక్కగానొక్క కుమారుడు ఆత్మహత్య చేసుకోవడం పట్ల వారి రోదనలు మిన్నంటాయి. ఈమేరకు తరుణ్ మృతదేహాన్ని మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. కాగా స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త

తకవరలో జరుగనున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జడ్పీటీసీ గొర్రె సాగర్ కోరారు. మండలంలోని నైన్‌పాక ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు పరీక్ష సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ నందికొండ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు

చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త



చిట్యాల సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ వేణు చందర్‌ను ఎమ్మార్పిఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దళితులు ఎదుర్కోంటున్న సమస్యలను వివరించినట్లు తెలిపారు. అనంతరం సిఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమేష్, చిట్యాల మండల అధ్యక్షుడు నేరేళ్ల ఓదేలు, ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి కుమార్, నాయకులు గడ్డం కొమురయ్య తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

మొగుళ్లపల్లి, మార్చి 29, ప్రభాతవార్త

యాసంగిలో రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలనీ, ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న విద్యుత్ లైన్స్ వెంటనే మరమ్మతులు చేపట్టాలనీ, నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అవసరం ఉన్న రైతులకు వెంటనే ఇవ్వాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి యార సుజాత-సంజీవ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నరసింగరావు, వైస్ ఎంపిపి పోలినేని రాజేశ్వరరావు, ఎంపిడిఓ కృష్ణవేణీ, తహశీల్దార్ సుమన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### కేయూ విద్యార్థి సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో

# విద్యార్థి నిరుద్యోగుల భరోసాకై మహాధర్నా

**-హైకోర్టును ఆశ్రయించి**

**అనుమతి పొందైనా సభను**

**నిర్వహించి తీరుతాం**



*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :*

30లక్షల మంది విద్యార్థి నిరుద్యోగుల భరోసాకై సంఘర్షణ సభను నిర్వహించుకుంటామంటే ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ సభను రద్దుచేసిన వీసీ తాటికొండ రమేష్ ఇప్పటికైనా విద్యార్థుల నిరుద్యోగుల ఆగ్రహం చవిచూడకూండా ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుతంగా ధర్నా చేస్తే నిర్బంధాలకు గురిచేయించడం దుర్మార్గమైన చర్య అని విద్యార్థి జేపీసీ సంఘాల నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా టీఎస్‌పీఎస్‌సీ కమిటీని రద్దుచేసి చైర్మన్‌ను సభ్యులను బర్తరఫ్ చేయాలని, పేపర్ లీకేజీ సీబీఐ సిట్టింగ్‌జడ్జి చే విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఉద్యోగ పోటీ పరీక్షలకుపోటీపడుతున్న నిరుద్యోగులకు ఉచిత మెటీరియల్ శిక్షణ భోజన వసతి కల్పించాలన్నారు. కోచింగ్‌సెంటర్లలో వేల రూపాయలు కట్టి అప్పులపాలైన 30లక్షల నిరుద్యోగులకు ఒక్కో నిరుద్యోగికి 50వేలు అందించాలన్నారు. ప్రభుత్వ యూనివర్శిటీలో బోధన బోధనేతర సిబ్బందిని నియమించాలని, యూనివర్శిటీ అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయవ్యవస్థ మీద నమ్మకంతో హైకోర్టును ఆశ్రయించి అనుమతి పొందైనా సభను నిర్వహించి తీరుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కేయూ జాక్ నేతలు ఇట్టబోయిన తిరుపతియాదవ్, ఇడంపాక విజయ్‌కన్నా, గుగులోతు రాజునాయక్, మేడ రంజిత్‌కుమార్, మొగిలి వెంకట్‌రెడ్డి, నరసింహరావు, కాడపాక రాజేందర్, మంద నరేష్, అలువాల కార్తిక్, బొట్ల మనోహర్, రాకేష్ కృష్ణన్, అరెగంటి నాగరాజు, కామగోని శ్రావణ్‌కుమార్, ప్రశాంత్ రాచకొండ రంజిత్, రమేష్, మహేష్,అభిరామ్, సంపత్, అర్జున్, భగత్, స్వప్న, సంధ్య, రమ, జ్యోత్స్న, ప్రవళిక పాల్గొన్నారు.

## పోలీస్ బెటాలియన్ ఆద్వర్యంలో వితరణ

*కాటారం, మార్చి29, ప్రభాతవార్త*



కాటారం పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ ఆద్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. కాటారం సబ్ డివిజన్ డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి, కాటారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రంజత్‌కుమార్, సిఆర్‌పిఎఫ్ డీఎస్పీ కోమల్ ప్రీతికౌర్, ఎస్ఐ శ్రీనివాస్ ఆద్వర్యంలో క్రీడాకారులకు షర్ట్స్, కుట్టుమిషన్, వికలాంగులకు సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*కాటారం, మార్చి29, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని తోటవాడకు చెందిన తోట మల్లక్క ఇటివల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మాజీ ఎంఎల్ఎ పుట్ట మదు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ఎస్ యూత్ డివిజన్ అధ్యక్షుడు భూపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో సివిక్ ప్రోగ్రాం

*మహాముత్తారం, మార్చి29, ప్రభాతవార్త*



అడవిముత్తారం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సివిక్ ప్రోగ్రాం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఆర్‌ఫిఎఫ్ 58 బేటాలియన్ బి కంపనీ అసిస్టెంట్ కమాడెంట్ మంజుల, అడవిముత్తారం ఎస్ఐ సుధాకర్ ఆద్వర్యంలో గుత్తికోయల గూడెం ప్రజలకు సైకిల్స్, ఒంటరి మహిళలు, భర్తలు లేని మహిళలకు మిషన్లు, యువతకు వాలిబాల్ కిట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తారం, కొర్లకుంట, యామన్‌పల్లి, కనుకునూరు, రెడ్డిపల్లి, సింగారం గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూలీలకు పని కల్పించుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

*మహాముత్తారం, మార్చి29, ప్రభాతవార్త*

ఎప్రిల్ 1వ తేది నుండి ప్రారంభం కానున్న కూలీలకు పని కల్పించటం కోసం ప్రణాళికలను సిద్ధం చేయాలని మహాముత్తారం ఎంపిడిఓ ఆంజనేయులు సంబందిత అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని ఏపిఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 13వ విడత సామాజిక తనిఖీ చేయటానికి ఎప్రిల్ 1వ తనిఖీ బృందం సభ్యులు వస్తున్నందున రికార్డులను సిద్ధం చేయాలని చేశారు. అలాగే నర్సరీలలో వంద శాతం మొలకెత్తేలా చూడాలని సూచించారు. ఈసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిక్కిరాని శ్రీనిధి లోన్స్ అవకతవకలు

**-మాకు న్యాయం చేయండంటూ**

**బాధితులు వేడుకోలు**

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:*



మండలంలో గత మూడు నెలల క్రితం శ్రీనిధి లోన్స్‌లో అవకతవకలు జరిగిన సంఘటన తెలిసిందే అయినా ఇప్పటివరకు శ్రీనిధి లోన్స్‌లో జరిగిన అవకతవకలపై కొలిక్కి రాలేదని లక్ష్మీపురం శ్రీరామ ఆంజనేయ గ్రామ ఐక్య సంఘం సభ్యులు తమ గోడును వెల్లబుచ్చుతున్నారు. బుధవారం శ్రీనిధి లోన్స్‌లో అవకతవకలపై శ్రీనిధి రీజనల్ మేనేజర్ అనిల్ శ్రీనిధి లోన్స్‌లో జరిగిన అవకతవకలపై గ్రామైక్య సంఘం సభ్యులకు మహిళా పొదుపు సంఘం సభ్యులకు వివరించారు. అయినా తమకు న్యాయం జరగలేదని గ్రామ ఐక్య సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. శ్రీనిధిలో అప్పు జమ చేసే విషయంలో స్థానిక సీఏ భారీ అవకతవకలకు పాల్పడ్డట్టు గ్రామైక్య సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. శ్రీనిధి అధికారులు వచ్చిన పూర్తి స్థాయిలో కొలిక్కి రాలేదని తమకు న్యాయం జరిగేలా చూడాలని గ్రామ ఐక్య సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. శ్రీ రామ అంజనేయ గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు రజియా శ్రీనిధిలోన్స్‌లో అప్పు జమ చేయడంలో అవకతవకలు జరిగాయని, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. స్థానిక సీఏ మహిళా సంఘం సభ్యులు కట్టిన అప్పుకంటే తక్కవ అప్పు కట్టినట్లు చూపిస్తున్నారని అన్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు.




## గజవెల్లి శేషాద్రికి జాతీయస్థాయి ఉగాది లెజెండ్ అవార్డు


*పర్వతగిరి, మార్చి 29, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన చిందుయక్షాగాన కళాకారుడు గజవెల్లి శేషాద్రికి జాతీయ స్థాయి ఉగాది పురస్కారం సందర్భంగా జాతీయ లెజెండ్ అవార్డు లభించింది. క్రాంతి జ్యోతి మహిళ సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ చైర్‌పర్సన్ డాక్టర్ రజని రుద్రమ చేతుల మీదుగా పరకాల పట్టణంలో ఎంఎస్ రావు పంక్షన్‌హాల్‌లో అందుకున్నారు. గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేకమైన గ్రామాల్లో ప్రదర్శనలు చేసినారు. ఆకాశవాణి దురదర్శన్‌తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తన బృందతో ప్రదర్శనలు చేసి ప్రశంసలు పొందారు.

## ఎడారిగా మారిన సమ్మక్క సాగర్ క్రింది ప్రాంతాలు


*కన్నాయిగూడెం ప్రభాతవార్త:*



మండలంలోని తుపాకులగూడెంలోని సమ్మక్క సాగర్ బ్యారేజ్ క్రింది ప్రాంతాలు ఎడారిగా మారినాయి. దీంతో కింది ప్రాంతాల భూగర్భ జలాలు అడుగంటి నీటి బోర్లు నీటిని తక్కువగా పోస్తున్నాయి. ఇప్పటికే రైతులు నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొంటున్నారు. సమ్మక్క సాగర్ బ్యారేజ్ వద్ద 59 గేట్లు పూర్తిగా మూయడంతో దిగువ మండలాలైన కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపూర్, ఏటూరునాగారం, మంగపేట క్రింది ప్రాంతాలకు నీటి చుక్క వెళ్లడం లేదు. దీంతో నీటి బోర్లు అడుగంటడమే కాకుండా పశువులకు, పక్షకులకు నీరు లేని పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే సమ్మక్క సాగర్ బ్యారేజ్ వద్ద 59 గేట్లు పూర్తిగా మూయడంతో 76 మీటర్ల నీటి మట్టం ఏర్పడింది. దీంతో దేవాదుల ఇంటెక్ వెల్ ద్వారా ఎగువ ప్రాంతాలకు నీటిని పంపిణీ చేస్తున్నారు. కానీ కింది ప్రాంతాలకి నీరు లేకపోవడంతో దిగువ ప్రాంతాల ప్రజలు నీటి ఎద్దడి ఏర్పడు ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దిగువ ప్రాంతాలకు నీటిని వదలాలని దిగువ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎల్‌ఓసి పత్రం అందజేత

*కాటారం, మార్చి29, ప్రభాతవార్త*



కాటారం గ్రామ పంచాయ తిలోని ఇప్పలగూడెంకు చెందిన దుర్గం దేవపాల అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సహాయం కొరకు ధరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల కోసం రూ.2.50 లోల ఎల్‌ఓసి పత్రాలను అందజేశారు. భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ సహకారంతో బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ పుట్ట మదుకర్ ఎల్‌ఓసిని పంపిణీ చేశారు.

# నర్సంపేట వార్త

## ఆరోగ్యవంతమైన పారిశుద్ధ్య పట్టణంగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త

ఆరోగ్యవంతమైన పారిశుద్ధ్య పట్టణంగా నర్సంపేటను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేవిధంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట మహిళా సమాఖ్య సంఘాలచే పట్టణ పారిశుద్ధ్యంపై తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పట్టణ పారిశుద్ధ్యం కొరకు తమవంతుగా పాత్రగా కృషి చేస్తామని తెలుపుతూ ప్రతిజ్ఞ చేసి పట్టణ మహిళా సోదరీమణులు, అభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం కొరకు ప్రధాన పాత్ర పోషించాలని బాధ్యతను గుర్తించి తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తామని ఈసందర్భంగా తెలిపారు. ఈ



యొక్క ప్రతిజ్ఞకు కట్టుబడి ఉంటామని సంఘీభావం తెలుపుతూ నర్సంపేట గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినీ కిషన్, కౌన్సిలర్లు పట్టణ నాయకులు, సంబంధితాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు వేగవంతం చేయాలని ఎంపిడిఓ కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీల సంఖ్యను పెంచాలన్నారు. వలసలు నివారించి ఉపాధి హామీ పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. గ్రామాల్లో పని ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. బినామీ పేర్లు మస్టర్లో నమోదు చేయవద్దు అన్నారు. జాబ్ కార్డ్ ఉన్న వారు ఉపాధి హామీలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ఈ వేసవి కాలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించే విధంగా చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎంపిఓ శ్రీధర్ గౌడ్, ఏపిఓ శ్రీనివాస్, ఈసీ రాజు, పిఏలు సమ్మయ్య, రాజు, భద్రునాయక్, మౌనిక, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, రజేంద్రప్రసాద్, దిలీప్ కుమార్, సతీష్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సంతోష్, యాస్మిన్, రజియా, కవిత, సుమలత, మంజుల, బాలు నాయక్, నర్సయ్య, కోటి, జయ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ

చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సమాజసేవ లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ఈజెఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు కార్మికుల శ్రమను గుర్తించి వారికి ఉగాది నూతన సంవత్సర శుభ సందర్భంగా బట్టలు పంపించడం జరిగింది. ప్యాకెట్లను స్థానిక మండల బీజేపీ నాయకులు నూకల కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమను గుర్తించి బట్టలు పంపించిన మదన్ మోహన్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. వారికి ఈ ఉగాది నూతన సంవత్సరంలో ప్రజా సేవ మరింత చేసే అవకాశం భగవంతుడు కల్పించాలని వారు అభిలాషించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పరి లక్ష్మి, ఉప సర్పంచ్ మెడి వెంకన్న, కోఆప్షన్ సభ్యులు దేవ్ సింగ్, ఎస్ఎంసి చైర్మన్ జటోతు యాకూబ్, ఆర్ఎంపి కత్తి స్వామి, లింగాల సారంగం, దుడయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలలో మంచినీటి వసతిని కల్పించాలి

నల్లబెల్లి, మార్చి 29, ప్రభాతవార్త



పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థు లకు మంచినీటి వసతి కల్పించాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ ఆదేశించారు. బుధవారం మండలంలోని రుద్రగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆయన సందర్శించారు. ముందుగా పరీక్షా కేంద్రాలలో తరగతి గదులలో సోడియం హైపోక్లోరైడ్ స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. అన్ని గామాల పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు, పరీక్ష కేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చూడడంతో పాటు చెత్తను తొలగించి హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయాలని ఆదేశించారు. వీరి వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ

నల్లబెల్లి, మార్చి 29, ప్రభాతవార్త



ఆపదలో ఉన్న వ్యక్తులకు తోటి వారికి సహాయం చేయడంలో ఉన్నంత ఆనందం మరెందులో లేదని అందుకోసమే నాటి పెద్దలు మానవసేవే మాధవసేవ అన్నారు అని బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు ఈజేఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుధవారం మదర్ తెరిసా మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో ఈజేఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించే ఉగాది పర్వదిన కానుకలను మదన్ మోహన్ రావు గ్రామపంచాయతీలో పని చేసే మల్టీ పర్పస్ వర్కర్లకు, ఆశా వర్కర్లకు, తెలంగాణ ఉద్యమకారులకు, ఏఎన్ఎంలకు పాత్రికేయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా రంగాలలో సేవలందిస్తున్న వ్యక్తులకు, ఆపదలో ఉన్న వ్యక్తులకు, తోటి వారికి సహాయం చేయడం సంతోషకరమని, ఇందులో భాగంగానే ఈ కానుకలను అందజేయడం జరిగిందన్నారు బిజెపి సీనియర్ నాయకుడు తడక అశోక్ గౌడ్, బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, బచ్చు వెంకన్న, బట్టు సాంబయ్య, దామ సాంబయ్య, పెరుమాండ్ల కోటి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా పిల్లలు జన్మిస్తారని సర్పంచ్ పెద్దాల మమత రాజు అన్నారు. మండలంలోని నాచినపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల పై గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి, సిహెచ్ఓ మేరీ, ఏఎన్ఎం రోజా, అంగన్వాడీ టీచర్ ఇందిరా, రజిత, ఉమామహేశ్వరి, రజిత, అరుణ, ఆశాలు లలిత, సుజాత, సత్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంది

దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త



కరాటేతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొవచ్చునని తెలంగాణ రాష్ట్ర కరాటే అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్ చుక్క రమేష్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు అధైర్యపడకుండా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడం కోసం కరాటే తప్పకుండా నేర్చుకోవాలన్నారు. అనంతరం జాతీయ స్థాయిలో జరిగిన కరాటే ఛాంపియన్ షిప్‌లో ఆరుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్, 12 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్ సాధించారు. అనంతరం విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మంజుల, సురేష్, సుమన్, లావణ్య, స్రవంతి, రమ, సుభాషిణి, అనూష, సరస్వతి, భారతి, సంధ్య, రాధికలు పాల్గొన్నారు.

## కోబల్‌సింగ్‌కు ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త



మండలంలోని పిజీ తండా గ్రామానికి చెందిన కోబల్‌సింగ్ అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండ బాలసముద్రం చక్రవర్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డాక్టర్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోబల్‌సింగ్‌కు రూపాయలు 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ మంగమ్మ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం:సర్పంచ్ తప్పేట రమేష్

చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త

లింగాపురం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లలో చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పోషణ పక్ష ర్యాలీలో సర్పంచ్ తప్పేట రమేష్ మాట్లాడుతూ చిరు ధాన్యాలలో ఔషధ గుణాలు కలిగి ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఎన్నో వ్యాధులను నివారించుటలో చిరుధాన్యాలు తోడ్పడుతాయని ముఖ్యంగా ఊబకాయం, ఆర్థరైటీస్, మధుమేహం, కొలెస్ట్రాల్ మరియు గుండె సంబంధిత వ్యాధులకు ప్రత్యేక ఆహారంగా తీసుకోవచ్చని ప్రాణాంతకమైన క్యాన్సర్‌లను కూడా నివారిస్తాయని ముఖ్యంగా గర్భిణీలు, చిన్న పిల్లలకు ఆహారంగా ఇవ్వాలని చిరుధాన్యాలలో ఖనిజలవణాలైన, ఇనుము, జింక్, మెగ్నీషియం, పాస్ఫరస్, ఫోలిక్ ఆసిడ్, రైబోఫ్లేవిస్ అను విటమిన్స్ అధిక సంఖ్యలో ఉండి ఆరోగ్యాన్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, అంగన్వాడీ టీచర్ ఊర్మిళ, ఉపాధ్యాయులు సురేష్, ఇంద్ర కర్ణాకర్, చిప్ప పరమేశ్వర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా జరిగాయి. 41 ఆవిర్భావ వేడుకను పురస్కరించుకొని మండల కేంద్రం చెన్నారావుపేటలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఇందులో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అదుపు నరసింహారావులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు ఎండి జానీమియా, గ్రామ పార్టీ అధ్యక్షులు అదువ మహేష్, గుండెబోయిన భిక్షపతి, కుక్కల సాంబయ్య, తొగరు రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# గుడికుంటకు ఎఫ్‌టిఎల్ హద్దులు ఏర్పాటు చేస్తాం

**ఆర్ఐ రాజమణి, ఐబి**

**డీఈ రవీందర్ రెడ్డి**



వెంకటాపూర్, మార్చి 29, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని గుడి కుంట చెరువుకు ఎఫ్‌టిఎల్ అవధులు ఏర్పాటు చేయడానికి రెవెన్యూ, ఐబి అధికారులు సన్నద్ధమయ్యారు. గుడి కుంట వద్దకు మంగళవారం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజమణి, ఐబి డీఈ రవీందర్ రెడ్డి, ఏఈ శ్రీకాంత్, సర్వేయర్ సుచిత్రలు వచ్చారు. ఈ సందర్భంగా ఐబి డీఈ, రైతులు , స్థలాన్ని కొనుగోలు చేసుకున్న లేతాకుల రఘుపతి రెడ్డి నుండి సమాచారం సేకరించారు. రైతులు ఈ చెరువు మూడు సర్వే నెంబర్లలో ఉంటుందని, చెరువుకు సంబంధించి ఎఫ్‌టిఎల్ హద్దులు ఏర్పాటు చేసి చెరువును కాపాడాలన్నారు. ఎఫ్‌పిఎల్ హద్దులు ఏర్పాటు చేశాక మిగతా భూమి గురించి మాకు సంబంధం లేదని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ, ఐబి అధికారులు మాట్లాడుతూ 357, 358, 359 సర్వే నెంబర్లను కొలిచి గుడికుంటకు ఎఫ్.టి.ఎల్ అవధులు నిర్మిస్తామని వారు తెలిపారు. అప్పటి వరకు ఈ స్థలంలో ఏ విధమైనటువంటి పనులు చేయకూడదని, రైతులు కూడా సహనం పాటించాలని వారు కోరారు. శనివారం మూడు సర్వే నెంబర్లు కొలిచి గుడికుంటకు ఎల్‌టిఎల్ హద్దులు ఏర్పాటు చేస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శనిగరపు రమ రమేష్, మాజీ సర్పంచులు చాతరాజు శ్రీనివాస్, గుగులోతు విజయ, ఉపసర్పంచ్ మడికంటి శంకర్, రైతులు వీరయ్య, సత్యం, రాజయ్య, కృష్ణ, రాజు, వినోద్, గణేష్, అజయ్, ప్రవీణ్, గామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## శ్రీరామ నవమికి ముస్తాబైన హనుమాన్ దేవాలయం



వెంకటాపూర్, మార్చి 29, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని వెల్తుర్లపల్లి గ్రామంలోని శ్రీ హను మాన్ దేవాలయం శ్రీరామ నవమికి ముస్తాబైంది. గ్రామ సర్పంచ్ బొజ్జ జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో గ్రామస్తులు మొదటిసారి గ్రామంలో సీత రాముల కళ్యాణం చేసేందుకు సంకల్పించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని ముస్తాబు చేశారు. సీతా రాముల కళ్యాణంలో రామునికి దుస్తులు బొజ్జ సంపత్ రావు-సావిత్రి, సీతమ్మకు దుస్తులు బిల్లకంటి రాజేశ్వర్ రావు-లక్ష్మీలు తీసుకువచ్చారు. విగ్రహ దాతలు గుంటోజు సాంబమూర్తి-రమాదేవిలు, కళ్యాణం పర్యవేక్షలు గన్నవేని ఉప్పలయ్య, గన్నవేని అనిల్ వ్యవహరిస్తుండగా, కార్యదర్శి పడిదెల కార్తీక్, గ్రామపంచాయతీ సిబ్బంది అన్నవేని రవి, పెండెల దేవేందర్‌లు ఏర్పాట్లు చేయడంలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన తస్లీమా

వెంకటాపూర్, మార్చి 29, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు భాషబోయిన పోశాలు (నిరంజన్) తల్లి భాషబోయిన లక్ష్మీ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మంగళవారం గ్రామానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోశాలుతో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ పెద్ద ఆకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో తస్లీమా వెంట సర్వర్ చారిటబుల ట్రస్ట్ మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ న్యాయవేదిక జిల్లా కమిటీ నియామకం

**ములుగు జిల్లా అధ్యక్షుడిగా వెంకటమల్లయ్య**

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొంతం రాజన్న**





ములుగు, మార్చి 29, ప్రభాతవార్త : సామాజిక ముదిరాజ్ న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షుడి ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన శనబోయిన వెంకట మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటాపూర్ మండలం వెల్తుర్లపల్లె క్రాస్ కు చెందిన కొంతం రాజన్నలను ఏకగ్రీవంగా నియమిస్తూ సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా లింగయ్య పటేల్ ఆధ్వర్యంలో ఉత్తర్వులు జారీ చేశారు. వెంకట మల్లయ్య ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా చాలా కాలంగా సేవలందిస్తున్నారు. ఇంచర్ల గ్రామ సర్పంచ్‌గా కూడా సేవలు అందించారు. ఈ సందర్భంగా చల్లా లింగయ్య పటేల్ సకల కులాల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొని ముదిరాజ్‌లు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో ఎదగాలని తెలిపారు. ముదిరాజుల జనాభా దామాషా ప్రకారం నిధులు, రాజకీయ వాటా కోసం పోరాటం చేయలన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో సామాజిక న్యాయం కోసం మరోసారి పోరాటానికి నాయకత్వం వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజు లకు స్థానం లేకపోవడం బాధాకరమని ఆవేదన చెందారు. ముదిరాజులు సామాజిక ఆర్థిక రాజకీయ వాటాకోసం చేస్తున్న పోరాటానికి సిద్ధమై సామాజిక న్యాయ వేదికలో తమ వెంట నడిచి రావాలని వెంకట మల్లయ్య, కొంతం రాజన్న పిలుపునిచ్చారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జవహర్ నగర్ సర్పంచ్ శనిగరపు రమ రమేష్**

వెంకటాపూర్, మార్చి 29, ప్రభాతవార్త : కంటి వెలుగు ప్రోగ్రాంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జవహర్ నగర్ సర్పంచ్ శనిగరపు రమ రమేష్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో పల్లె దవఖానాలో బుధవారం సర్పంచ్ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరం సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 18 నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. కంటి వైద్యులు స్పెషలాఫీసర్ సంఘమిత్ర, ఏఎన్ఎం ఫాతిమా, ఉపసర్పంచ్ మడికంటి శంకర్, పంచాయతీ కార్యదర్శి దూలం రఘు, వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి, రామ నర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్‌తో ఆర్థిక భరోసా

**-చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్**

చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త సిఎం సహాయనిధితో బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు రూ.71వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితక ఇండ్లకు వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపిటీసీ జంబుల తిరుపతి, ఉపసర్పంచ్ చాద ఆనంద్ రెడ్డి, సీనియర్ నాయకుడు పిట్ట సురేష్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొడారి రవి, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి అహారంతోనే అరోగ్యానికి మేలు

వెంకటాపురం(నూగూరు),మార్చి29,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యలయంలో ఐసిడిఎస్ అధ్వర్యంలో గర్భిణిస్త్రీలకు,పిల్లతల్లులకు న్యూట్రిషియన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల ప్రత్యేకాధికారి అరవింద్‌రెడ్డి హాజరుకైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పిల్లలకు,తల్లులు ఇటువంటి సమయంలో మంచి అహారం తీసుకోవడం ద్వారానే అరోగ్యానికి మేలు కలుగుతుంది అని మంచి అహారం తీసుకునేందుకు ప్రయాత్నించాలి అని అందులో భాగాంగానే ప్రభుత్వం న్యూట్రిషియన్ కిట్లను అందజేస్తుంది అన్నారు ఈకార్యక్రమంలో సిడిపివో ముత్తమ్మ,తాహశీల్దార్ అంటి నాగరాజు,ఎంపిడివో అద్దూరి బాబు, సర్పంచ్ బిడెం యామిలి,ఎంపిటిసి సీతాదేవి,సూపర్‌వైజర్లు పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.



## విభజన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి**

**తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**



ములుగు, మార్చి 29, ప్రభాతవార్త : విభజన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పోరు యాత్ర రథ సారధి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరును ప్రజలకు తెలియజేయాలనే లక్ష్యంతో ఈ నెల 25 న బయ్యారంలో ప్రారంభమైన పోరు యాత్ర బుధవారం ములుగు జిల్లాలోని మల్లంపల్లి లో ప్రవేశించగా ఆయనకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ములుగు ప్రేమ్‌నగర్ గట్టమ్మ వద్దకు చేరుకోగానే పార్టీ కార్యకర్తలు, అభిమానులు పోరు యాత్ర బృందానికి స్వాగతం పలికారు. పాదయాత్ర లో భాగంగా జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్, జంగాలపల్లి ఎంఆర్ ఫంక్షన్ వద్ద సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కమలాపురం లో ఏకైక పరిశ్రమ అయిన బిజిపిపిఎల్ ను తిరిగి ప్రారంభించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. విభజన హామీలైన గిరిజన యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు దాటుతున్న అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. ప్రతి సంవత్సరం ఇస్తానన్న రెండు లక్షల ఉద్యోగాల పరిస్థితి ఏమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం ఆదానీ, అంబానీ లకు కట్టబెట్టడం లోని మతలబు ఏమిటీ అన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాక్షసానందం పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు, భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాద్ జిల్లా పార్టీ కార్యదర్శులు తోట మల్లికార్జున్ రావు, కొరిమి రాజ్ కుమార్, కర్రె బిక్షపతి, మేకల రవి, విజయ సారథి, రాజారెడ్డి, రాష్ట్ర నాయకులు పంజాల రమేష్, నేదునూరి జ్యోతి, మండ సదాలక్ష్మి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, ముత్యాల రాజు, బండి నర్సయ్య, ఇంజం కొమురయ్య, వడి సారయ్య, జక్కుల అయిలయ్య, గుంజె శ్రీనివాస్, మాతంగి శ్యాం, సామల రమ, గున్నాల రాజకుమారి, బండారి శ్రీనివాస్, గాలి సమ్మయ్య, నాసర్, లావుడియా రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఓసి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

ములుగు, మార్చి 29, (ప్రభాతవార్త) : ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనులలో వేగం పెంచి ఎప్రిల్ నెలాఖరుకు సి బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్, మొదటి స్లాబ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రక్కన ఇంటిగ్రేడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పురోగతి జిల్లా కలెక్టర్ ఎస్. క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐడిఓసి నిరా ్మణ పనులను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ గ్రౌండ్ లెవల్ లో జరుగుతున్న ఏ,బి,సి బ్లాక్ లలో పుట్టింగ్ డబుల్ పుట్టింగ్ నాణ్యత లోపించకుండా వేసి ఏప్రిల్ నెలాఖరుకు సి బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ మొదటి బ్లాక్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. వేసవి కాలంలో ఏ,బి, బ్లాక్ ల గ్రౌండ్ ఫ్లోర్ పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో నిర్మాణ పనులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఐసిడిఓసి ఒ ప్రభుత్వ కార్యాలయంగా కాకుండా,



అత్యాధునిక హంగులతో కూడిన అద్భుతమైన కార్పోరేట్ ఆఫీస్ గా ఐడిఓసిని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో జరుగుతున్న వాచ్ మెన్ రూమ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లోకి ఇతరులకు అనుమతి లేకుండా చూడాలన్నారు. వర్షపు నీరు వృధా గా వెళ్లకుండా ప్రాంగణంలో ఇంకుడు గుంతను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ముందు ఖాళీ స్థలంలో మంచి మొక్కలు నాటుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ స్థలంలో సేద తీరేందుకు సిమెంట్ బెంచ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాలు పార్కింగ్ కొరకు స్థలాన్ని లెవల్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఇంజనీర్ విష్ణు, ములుగు ఆర్.ఐ విజేందర్, సర్వేయర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలి

**-10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం**

**-ప్రధాన ఉపాధ్యాయులు కుంజ రాజేశ్వర్‌రావు**

గోవిందరావుపేట (ప్రభాతవార్త): గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు కుంజా రాజేశ్వరరావు ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మండల ప్రాదేశిక సభ్యురాలు



చాపల ఉమాదేవి హాజరయ్యారు. 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ముఖ్య సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకమని, సమయం వృధా చేయకుండా సరైన పద్ధతిలో ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు తయారయ్యి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉన్నత చదువుల చదవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, విద్యార్థి జీవితంలో పాఠశాల స్థాయి ముఖ్యమైనది అని, పాఠశాల స్థాయికి మాత్రమే వీడ్కోలు అని, చదువులు ఎన్నో ఉన్నాయని అన్నింటిలో రాణించాలి అంటే క్రమశిక్షణ ఎంతో అవసరమని, కనుక మీరు ముందు నిజ జీవితంలో మా కంటే గొప్ప స్థానంలో నిలువాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరివేద సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, ములుగూరి రమేష్, ఉప్పుతల ప్రసాద్, దామరాజు సమ్మయ్య, చల్లగురుగుల మల్లయ్య, బూతుర్కారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, శ్రీరాముల శ్రీనివాస్, సుతారి మురళీధర్, ముదుంబై వెంకటరమణ, మూర్తి, సరిత, అందె రమాదేవి, పూసం శ్రీదేవి, రాయబారపు దీప్తి, కొత్త వెంకటేష్ పాల్గొన్నారు.

# ముస్తాబైన కాటాపురం రామాలయం

**-శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తి**

**-విశేష సేవలందిస్తున్న రామాలయం కమిటీ, యువకులు**

**-గ్రామసర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నవమి ఉత్సవాలు**

తాడ్వాయి, (ప్రభాతవార్త) :



రాములోరి పెండ్లికి అందరూ ఆహ్వానితులే .. అనే విదంగా రామాలయాన్ని రంగు రంగులతో మామిడి తోరణాలు అలంకరించి సిద్ధం



చేస్తున్నారు. తాడ్వాయి మండలంలోని కాటాపురంలో గల రామాలయానికి రంగు రంగులను ముస్తాబు చేశారు. మామిడి తోరణాలను కట్టి అంగరంగవైభవంగా అలంకరించారు. గ్రామ సర్పంచ్ గౌరమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ జిడ్డి మోహన్‌రావు, ఉపాధ్యక్షులు కుసుమ వెంకటేశ్వర్లు, కార్యదర్శి కాయితీ బ్రహ్మాచారి, గద్దం రాజ్‌కుమార్, గ్రామపెద్దలు మద్దూరి రాములు, తోట సత్యం, మేడిశెట్టి సమ్మయ్య, ముంద్రాతి శ్రీనివాస్, పల్నాటి సత్యం, ఎం.ఎన్.చారి, మాజీ చైర్మన్ ఇందారపు లాలయ్య, కూనారపు చంద్రయ్య, నిర్వహకులుగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలోని యువకులు, గ్రామ పెద్దలను ఇందుకు విశేష సేవలను అందిస్తున్నారు. నేడు బుధవారం జరగబోయే శ్రీసీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని విధాల సిద్ధం చేశారు. గ్రామంలోని యువకులు దిడ్డి రంజిత్‌కుమార్, గండు భిక్షపతి, గద్దం కిరణ్‌కుమార్, తడిక సాయికుమార్, తోట సత్యం, పల్నాటి సర్వయ్య, పల్నాటి ముకుందం, తోట రఘు, యువకులందరూ మూడు రోజులుగా తమ సేవలను అందిస్తున్నారు.

## ఎన్ఎస్‌యుఐ కోటి ఆధ్వర్యంలో

**విద్యార్థులకు పెన్నులు, పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ**

**ఎస్ఎస్‌సి లో ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క**

వెంకటాపూర్, మార్చి 29, (ప్రభాతవార్త) :



పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థు ్లలకు బుధవారం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి సహకారంతో పరీక్షా ప్యాడ్స్, పెన్నులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు పట్టుదలతో సన్నద్ధం కావాలని, ప్రైవేటు పాఠశాలకు ధీటుగా మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, ఆకుతోట చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, కిసాన్ కాం గ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముసినపల్లి కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, గ్రామ కమిటీ అధ్యక్షులు నల్ల కోటి, మామిడి శెట్టి స్వామి, బోయిని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి గ్రామపంచాయతికి రాష్ట్ర స్థాయి అవార్డు

**సిఎం కేసిఆర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డు**

**సంతోషంగా ఉంది సర్పంచ్ చంద కుమారస్వామి**

**మల్లంపల్లి సీనియర్ పంచాయతీ కార్యదర్శి పోలు రాజు**

ములుగు, మార్చి 29, (ప్రభాతవార్త) :





ములుగు జిల్లా లోని మల్లంపల్లి గ్రామపంచాయతీకి దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపి కైంది. ములుగు జిల్లా స్థాయి దక్కించుకొని కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఇటీవల అవార్డు తీసుకున్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన మల్లంపల్లి గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. ఈ నెల 31 న హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్‌ల చేతుల మీదుగా గ్రామసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఈ అవార్డులు అందుకోనున్నారు. ములుగు జిల్లా లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఏకైక గ్రామపంచాయతీ కావడం విశేషం. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి, పంచాయతీ కార్యదర్శి పోలు రాజులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైనందుకు ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. తాము చేసిన కృషికి తగిన ఫలితం దక్కిందని, రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు పేర్కొన్నారు. గ్రామస్థులు, వార్డు సభ్యులు, అధికారుల సహకారం మరువలేనిదని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్‌కు, అడిషనల్ కలెక్టర్‌కు, డిపిఓ, డిఎల్‌పిఓలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ముల్కనూర్ మహిళా డైరీ దేశానికే ఆదర్శం

**డైరీల అభివృద్ధికి కేంద్రం 15కోట్ల నిధులు విడుదల**

**పాల ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది**

**జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి చైర్మన్ మీన్‌షా**



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 29:**
ముల్కనూర్ మహిళా డైరీ దేశానికే ఆదర్శం అని జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి చైర్మన్ మీన్‌షా అన్నారు. బుధవారం ముల్కనూర్ మహిళా డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనుశ్రీ, ఆద్వర్యంలో గడ్డి జాతి ఉత్పత్తుల పంపిణీ దారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా జాతీయ పాడి పరిశ్రమ అబివృద్ధి చైర్మన్ మీన్‌షా, దక్షిణ బారతదేశ పాడిపరిశ్రమల అభివృద్ధి కోఆర్డినేటర్ రాజీవ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 300 సహాకార డైరీలు నెలకొన్నాయని ఈ డైరీలకు కేంద్ర ప్రభుత్వం ఎన్‌డిడి ద్వారా పదివేల కోట్లతో సహాకారాన్ని అందిస్తుందని తెలిపారు. ముల్కనూర్ మహిళా డైరీ సావకేతికంగా ఆర్దికంగా అభివృద్ధి చెందడం కోసం కోటి రూపాయలు మంజూరు చేయగా 57లక్షలు సబ్సిడీ డైరీకి లభిస్తుందని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం పాల ఉత్పత్తి 220 మెట్రిక్ మిలియన్ లీటర్ల ఉత్పత్తితో మొదటి స్థానంలో ఉండగా అమెరికా రెండవ స్థానంలో ఉందని తెలిపారు. పాల ఉత్పత్తి దారులకు ఖర్చులు తగ్గించడానికి పోషక విలువలు కలిగిని పశు గ్రాసం అందించడం కోసం గడ్డి జాతి విత్తనాలను ముల్కనూర్ మహిళా డైరీ ఆద్వర్యంలో 500 ఎకరాలకు విత్తనాలు పంపిణీ చేసి భవిష్యత్తులో 5వేల ఎకరాలకు పెంచే అవకాశానికి సహాకారం అందిస్థామని అన్నారు. పాడి పశువలు ఆరోగ్యం పెంచేందుకు వ్యాధుల నివారణకు వ్యాక్సిన్ పశుగ్రాసం పెంచే విధానం వాటిని కత్తిరించే యంత్రాలను పాల ఉత్పత్తి దారుల అభివృద్ధి జాతీయ పాడి పరిశ్రమ శాఖ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మహిళా డైరీ మెనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి, తెలంగాణ కోఆర్డినేటర్ మహేష్ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్



**ఎల్కతుర్తి ప్రభాతార్త మార్చి 29:**
మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని మండల అధ్యక్షులు ధన్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు సాతూరి కిష్టయ్య ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు భాద్యతతో విధులు నిర్వహించాలని ప్రజలకు ప్రభుత్వాలకు వారదిగా నిలవాలని అన్నారు. తెలంగాణ ఉధ్యమంలో జర్నలిస్టులు ప్రత్యేక పాత్ర పోషించారని వారి హక్కులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కార్యచరణ ప్రతిపాదించామని స్థానిక తాహషీల్దార్ దృష్టిలో ఉందని త్వరలో కార్యరూపన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిచైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్, ఎంపిపి మేకల స్వప్న, వైస్ ఎంపిపి తంగడ నగేశ్, సింగిల్ విండో చైర్మన్ రవిందర్ గౌడ్, రైతు బంధు సమితి మండల కొఆర్డినేటర్ రవిందర్ రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర నాయకులు గొల్లె మహెందర్, రైల్వే బోర్డు మెంబర్ వెల్తూరు స్వామి, స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, ఎంపిటిసి కడారి రాజు, స్థానిక తహశీల్దార్ గుజ్జల రవిందర్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై పరమేశ్, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, ఎంపిడివో తూర్పాటి సునీత, రాష్ట్ర టియుడబ్ల్యూజె కౌన్సిల్ మెంబర్ నల్లాల బుచ్చిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు దేవెందర్ రెడ్డి, శేషగిరి రవిందర్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నియోజవర్గానికి చేసింది గుండు సున్నా

**యువకులను వ్యసనాలకు బానిస చేస్తున్నారు.**

**ప్రతి గ్రామంలో కెసిఆర్ 360 డిగ్రీల అభివృద్ధి చేశాడు**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**




**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 29:**
తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ హుస్నాబాద్ నియోజక వర్గంకు చేసిన అభివృద్ధి ఏం లేదని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు అన్నారు. బుధవారం మండల టిఆరెస్ పార్టీ అధ్యక్షులు మారుపాటి మహెందర్ రెడ్డి ఆద్దర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేలనంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు, జడ్పి చైర్మన్ మారపెల్లి సుధీర్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధులతోనే హుస్నాబాద్ నియోజక వర్గంకు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణలోని ప్రతి పల్లెలో 24గంటల కరెంట్, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు, విధ్యుద్ వీది ధీపాలు, ప్రతి గ్రామం అన్ని సౌకర్యాలతో విరాజిల్లుతోందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండటా ఉంటానని ఇండ్లులేని ప్రతి పేదవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం సహకరిస్తుందిన తెలిపారు. సంక్షేమ పధకాలతో తెలంగాణ దేశంలో నంబర్ వన్ స్థాణంలో ఉందని ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీకి దేశవ్యాప్తంగా ప్రజలనుండి రైతుల నుండి మద్దతు లబిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, వైస్ ఎంపిపి ఏజ్రా, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, జిల్లా కోప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీపుద్దీన్, మండల రైతుల సమన్వయ సమితి కోఆర్డినేటర్ లాజరస్, మాజి ఎంపిపి సంఘ సంపత్, సీనియర్ నాయకులు నవాబ్ పాషా, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, కొత్తకొండ ఎంపిటిసి యాటపోలు రాజమణి శ్రీనివాస్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు. కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి 41వ ఆవిర్బావ దినోత్సవం వేడుకలు

**రాజకీయంగా విప్లవాత్మక మార్పులు టిడిపితోనే మొదలయ్యింది**

**ఉమ్మడి తెలుగు రాష్రాల ప్రజలకు ఎన్‌టిఆర్ ఆరాధ్యుడు**

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్**

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 29:**
వరంగల్ తూర్పు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్బావం దినోత్సవ వేడుకలు టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించి బాంబులు పేల్చి స్వీట్లు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిలువేరు రవిందర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలే దేవుల్లు సమాజమే దేవాలయం అనే నినాదంతో ఆవిర్బవించిని తొమ్మిది నెలల్లోనే అదికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకు పోయిన మహనీయుడని, టిడిపితోనే రాజకీయంగా విప్లవాత్మకంగా మార్పులు మొదలయ్యాయని ఆ ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. మహిళా అభ్యున్నతికి ఆస్థిలో సమాన వాటా ఆయన ఇంటినుండే ప్రారంభించి చరిత్రలో నిలిచారని ఉమ్మడి తెలుగు రాష్రాల ప్రజలకు ఎన్‌టిఆర్ ఆరాధ్యుడుగా వెలుగొందున్నారని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళలను విధ్యారంగంలో పురుషులతో పాటు ముందుంచాలని పద్మావతి మహిళా యూనివర్సిటీలో సమాన హక్కులు కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందని అన్నారు. టిడిపి రాజకీయ వారసత్వంగా చంద్రబాబు నాయుడు టిడిపి ఆశయాలతో యువతకు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి టిడిపి కీర్తిని జాతీయ స్థాయిలో తీసుకు వెల్లాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తౌటం సంపత్ కుమార్, పిట్ట సత్యనారాయణ, గూడూరు దయాకర్, సిర బోయిన రాజు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.






# చెట్టుపల్లి శివాజీపై దాడిని ఖండిస్తున్నాము

**ఆరె సంఘం నడికూడ మండల శాఖ**



**నడికూడ, ప్రభాతవార్త:**
ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షుడు చెట్టుపల్లి శివాజిపై జరిగిన దాడిని నడికూడ మండల ఆరెకుల సంఘం ఖండించారు. మండల కేంద్రంలో ఆరె సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అద్యక్షుడు లోకటి నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర అద్యక్షుడు చెట్టుపల్లి శివాజీ హైదరాబాద్‌లోని తన నివాసంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆరె కుల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న వ్యక్తిపై ఇటువంటి దాడులు చేయడం దరదృష్టకరమని ఈ దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం నాయకులు వరికెల కిషన్‌రావు, నాగుర్ల ధర్మారావు, వాంకె రాజు, నాగుర్ల భాపురావు, బొంపెల్లి బాబురావు, భుజంగారావు, సాంబశివరావు, మలహాల్‌రావు, వాంకె లక్ష్మయ్య, ఇరువాల కృష్ణకాంత్, కుడ్ల రాజు, శ్రీనివాస్, నగేష్, రాజయ్య, మురాల శ్రీనివాస్, కుడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ఆటో డ్రైవర్లు సహకరించాలి

**నిభందనలకు లోబడి ఆటోలు నడపాలి**

**హన్మకోండ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ టి.రవికుమార్**



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మార్చి 29:**
నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ఆటో డ్రైవర్లు సహకరించాలని హన్మకోండ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ టి.రవికుమార్ అన్నారు. బుధవారం హన్మకోండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోల అడ్డాల యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా సిఐ మాట్లాడుతూ సిటీలో ట్రాఫిక్ జామ్ సమస్యను అదిగమించేందుకు తమ వంతు భాధ్యతగా ఆటాలు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. ఆటో అడ్డాల వద్ద రోడ్డుపై వేరే ప్రదేశం నుండి వచ్చే ఆటోలకు అంతరాయం కలగకుండా సహాకారాలు అందించాలని అన్నారు. ప్రయాణికుల కోసం రోడ్డు ముందు వరకు ఆటోలను ఉంచడంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం అవుతుందని ఈ సమస్యను అదిగమించడానికి ప్రతి ఆటో అడ్డా వద్ద విదిగా వాలంట్రైర్‌ను నియమించు కోవాలని సూచించారు. ఆటో యూనియన్ వాలైంట్రైర్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది కూడా సమన్వయంతో ట్రాఫిక్ సమస్యను నియింత్రించ వచ్చని అన్నారు. ఆటో వాలైంట్రైర్‌కు రేడియం జాకెట్‌ను అందజేయం జరుగుతుందని తమకు అనుకూలంగా ఉండే వ్యక్తిని నియమించు కోవాలని ఆటో యూనియన్ సభ్యులను కోరారు.

# యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కాలేజీ పనులు

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ పట్టణంలోని మెడికల్ కాలేజీ నిర్మాణ స్థలం వచ్చే విద్యాసంవత్సరం నుంచి మెడికల్ కాలేజీ తరగతులను నిర్వహించనున్న నేపథ్యంలో వారికి కావాల్సిన వసతి గృహం, తరగతుల గదులు, తదితర మౌలిక సదుపాయల కోసం ఏర్పాటు చేస్తున్న పనులను బుధవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యతో కలిసి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.రమేష్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామకు కేటాయించిన మెడికల్ కాలేజీ నిర్మాణంకోసం ఇప్పటికే 22ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, జిల్లాకు వందమంది వైద్యవిద్యార్థుల తరగతులు ఈ విద్యాసంవత్సరం




నుంచి ప్రారంభం కానున్నాయని, అందుకోసం ఇప్పటికే పలుదఫాల్లో ఏబీవీ డిగ్రీ, పీజీ కళాశాల, ధర్మకంచలోని వసతిగృహం, పెంబర్తిలోని వీబీఐటీ కళాశాల, గీతాంజలి పాఠశాల, చంపక్‌హిల్స్‌లోని మాత శిశు సంరక్షణ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న భవనాలను వారు పరిశీలించారు. ఇందులో విద్యార్థులకు ఏది అనుకూలంగా ఉంటుందో అది తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలేజీ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి షిప్టుల వారీగా పగలు, రాత్రి పనులను నిర్వహించాలని, అందుకు కావాల్సిన అన్నిచర్యలు తీసుకుని త్వరితగతిన సమయంలోపు మెడికల్‌కాలేజీ పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయన వెంట అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలరావు, డాక్టర్ సుగుణాకర్‌రాజు, టీఎస్ ఎంఐఈసీడీ ఇంజనీర్ దేవేందర్, తహసీల్దార్ రవీందర్, సంబంధిత విభాగాల అధికారులు, వైద్యకళాశాల సిబ్బంది ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణపై మంత్రి వీడియోకాన్ఫరెన్స్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీదేవసేన ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, ఇంటర్మీడియట్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో సమావేశం హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలియచేశారు. ఏప్రిల్ 3నుంచి 13వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షల నేప్యంలో విద్యార్థులకు రవాణాకోసం ప్రత్యేక ఆర్‌టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడుపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో అధిక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు.



వేసవి కాలంలో పరీక్షలు నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు హాల్‌టికెట్‌లను వెబ్‌సైట్‌లో ఉంచామని, విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్‌సరఫరా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్‌లో తాగునీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని మంత్రి తెలిపారు. అనంతరం విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గతంలో ఉన్న 11పరీక్షలను ప్రస్తుతం 6పరీక్షలకు కుదించామని, ఫస్ట్‌లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ మినహాయించి ప్రతీ పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి 12.30గంటల వరకు జరుగుతాయని, ఫస్ట్‌లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్షలు 9.30నుంచి 12.50వరకు జరుగుతుందని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో 6748మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 42కేంద్రాలు ఏర్పాటు చేశామని ఫ్లయింగ్‌స్క్వాడ్-2, సిట్టింగ్ స్క్వాడ్-42 ఏర్పాటు చేసినట్లు తవెలిపారు. పది పోలీస్‌స్టేషన్లకు ప్రశ్నపత్రాల తరలింపు జరిగిందని,పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు సీసీకెమెరాలు, విద్యుత్ తదితర ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా బాధ్యతలను గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు అప్పగించామని తెలిపారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామని సమస్యలు ఉంటే 6304062768 నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్, డివిజనల్ పంచాయతీ అధికారి పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ రజిత, ఆర్డీవో శ్రీనివాస్, బి.అర్జున్, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

---

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

*జనగామ టౌన్, మార్చి29 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్ జనరల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల్లో భాగంగా బుధవారం జిల్లాలో 18కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో జనరల్ పరీక్షలకు మొత్తం 3439మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 48మంది విద్యార్థులు గైర్హాజరుతో 3391మంది విద్యార్థులు 98.58శాతం హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌కు సంబంధించిన పరీక్షలకు గాను మొత్తం విద్యార్థుల సంఖ్య 418మంది హాజరు కావాల్సి ఉండగా 23మంది గైర్హాజరు కావడంతో 395మంది విద్యార్థులు 94.50శాతంతో హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ అండ్ ఒకేషనల్‌కు సంబంధించి మొత్తం 3857మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 72మంది గైర్హాజరు కావడంతో హాజరైన విద్యార్థుల సంఖ్య మొత్తం 3785 విద్యార్థులతో 98.13శాతంగా ఉందని డీఐఈవో తెలిపారు. బుధవారం నిర్వహించిన పరీక్షా కేంద్రాల సందర్శనలో భాగంగా డీఈసీ కన్వీనర్ బైరి ఎనివాస్, డీఈసీ సభ్యులు ఆంజనేయులు, వి.లలిత దేవరుప్పులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు జనగామ బాయ్స్ జూనియర్ కాలేజీ, గర్ల్స్ జూనియర్‌కాలేజీ, ప్రెస్టన్ జూనియర్ కళాశాలను, తేజస్వి, ఏబీవీ కాలేజీలను సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం డీఐఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 15నుంచి 29వ తేదీ వరకు జనరల్ విభాగంలోని ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని, ఒకేషనల్ విభాగంలోని బ్రిడ్జి కోర్సు పరీక్షలు ఏప్రిల్ 1వ తేదీన ముగియనున్నాయని జిల్లాకేంద్రంలోని పరీక్షలకు సహకరించిన జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, డిస్ట్రిక్ట్ అబ్జర్వర్ తదితరులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## చిరుధాన్యాలలో పోషకాలు లభిస్తాయి

*పాలకుర్తి, మార్చి29 ప్రభాతవార్త :*

చిరుధాన్యాలలో అధిక పోషకాలు లభిస్తాయని వివిధ గ్రామాల సర్పంచ్‌లు అన్నారు. పెద్దతండా (కె) గ్రామాలో గ్రామస్థాయి తల్లులకు, ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు బుధవారం ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమంలో ఆయా గ్రామసర్పంచ్‌లు జరుపుల మోజీ బాలునాయక్, జలగం నాగభూషణం మాట్లాడారు. ఈకాలంలో వివిధ ఆహారపు అలవాట్ల వల్ల పిల్లలు, పెద్దలు షుగర్ వ్యాధితో పాటు రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. చిరుధాన్యాలు తీసుకోవడం వలన వాటిలో లభించే పోషకాల వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.



# జనగామ వార్త

## ఘనంగా కేజీ విద్యార్థుల పట్టభద్ర మహోత్సవం..



*జనగామ టౌన్, మార్చి29 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లోగల సెయింట్ మేరీస్ పాఠశాలలో డైరెక్టర్ తుమ్మ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ జైమోన్ థామస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా కె.జీ.విద్యార్థుల పట్టభద్ర మహోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికేర్ జనరల్ హాస్పటల్ డైరెక్టర్ ఫాదర్ చిన్నపురెడ్డి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వరంగల్ ఫాదర్ కొలంబో హాజరయ్యారు. విద్యార్థి దశలో అత్యంత కీలకమైన ముఖ్య ఘట్టం గ్రాడ్యుయేషన్ డే అని అన్నారు. మొక్కై వంగనిది మ్రానై వంగునా అన్నట్లుగా చిన్నారులు ఈ బాల్యదశ నుంచే చదువుపై ఏకాగ్రతను పెట్టగలిగితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించ గలుగుతారని తెలిపారు. డైరెక్టర్ తుమ్మ ఉదయ్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కేజీ విద్యార్థుల పట్టభద్ర మహోత్సవంను పాఠశాల వార్షికోత్సవంలా ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారులు విద్యతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని తెలిపారు. ప్రిన్సిపల్ జైమోన్ థామస్ మాట్లాడుతూ పాఠశాలలో అంకితభావంతో పనిచేయగల అనుభవం గల అధ్యాపక బృందం, సహకరించే పేరెంట్స్ ఉండడంవలన ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావడానికి కారణమయ్యాయన్నారు. స్వాగతనృత్యం, జానపద నృత్యాలు, డ్రామాలు, కాంతార చిత్రప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాంస్కృతిక కార్యక్రమాలూ ఆద్యంతం అలరించాయి.

## చిరు ధాన్యాలలో పోషకాలు లభిస్తాయి



*స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి29 ప్రభాతవార్త :*

చిరుధాన్యాలలో అధిక పోషకాలు లభిస్తాయని డీడబ్ల్యువో జయంతి అన్నారు. పోషణ పక్షంలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ గ్రామంలో గ్రామస్థాయి తల్లులకు, ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు బుధవారంఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కాలంలో వివిధ ఆహారపు అలవాట్ల వల్ల పిల్లలు, పెద్దలు షుగర్ వ్యాధితోపాటు రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. చిరుధాన్యాలు తీసుకోవడం వలన వాటిలో లభించే పోషకాల వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం తల్లులు వండిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంధ్యారాణి, గ్రామసర్పంచ్ కందుల శ్రీలత శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసాని మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు సుకన్య, అనసూర్య, ధనలక్ష్మి, పద్మ, ఘన్‌పూర్ సెక్టార్ టీచర్లు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన

*జనగామ టౌన్, మార్చి29 ప్రభాతవార్త :*

పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని బుధవారం రైల్వేస్టేషన్ ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కృష్ణమూర్తి అధ్యక్ష తన చిరుధాన్యాలు వాటి ఉపయోగం, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. వివిధ ఆహారపు అలవాట్ల వల్ల పిల్లలు, పెద్దలు షుగర్ వ్యాధితోపాటు రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. చిరుధాన్యాలు తీసుకోవడం వలన వాటిలో లభించే పోషకాల వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పూర్ణిమ, పాఠశాల ఉపాధ్యాయులు చుక్కయ్య, సుమలత, మంజుల, అంగన్‌వాడీ టీచర్లు వేముల స్వర్ణలత, సిహెచ్.శ్రీజయ, శ్రీవాణి, అంజుమ్, మాధవి, రజిత, స్వరూపరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంకేసీఆర్ అయ్యాకే కురుమలకు ప్రాధాన్యం

## -కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కురుమలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని, ఆయన సీఎం అయ్యాకే తమకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతోనే రాజకీయంగా తమకు గుర్తింపు వచ్చిందని కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, కురుమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సెవెల్లి సంపత్ అన్నారు. బుధవారం జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగంతో కలిసి సంపత్ మాట్లాడుతూ కురుమసంఘం పట్టణ కమిటీ ఎన్నిక సందర్భంగా తాను కురుమ కులం పార్టీలకు అతీతంగా ఎదగాలని చెప్పి మాట్లాడడం జరిగిందని, ఇరవై సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నానని, తనకు పార్టీ అంటే ఎనలేని అభిమానం అని, కురుమకులస్తుడునైన



తనకు పార్టీ తనకు కొమురవెల్లి దేవస్థానం చైర్మన్‌పదవిని అప్పగించిందని, దానికి ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పూర్తి సహకారం అందించారని, అలాగే తనతోపాటుగా కురుమకులస్తులైన తమవారికి మార్కెట్ చైర్మన్ పదవులను కూడా అప్పగించేందుకు ఎమ్మెల్యే సహకారం ఉందని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సహాయ సహకారాలతో అన్నికులాల్లో కూడా సమతుల్యం పాటిస్తు ముందుకు నడిపిస్తున్నారని, సీఎంగా కేసీఆర్ వచ్చినప్పటి నుంచే తమ కురుమ కులస్తులకు ఎంతో ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. ఏ పార్టీ నాయకులు తమను పట్టించుకోని సందర్భంలో తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ సహాయ సహకారాలతో కురుమ కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారన్నారు. కురుమ కులస్తులం రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీకి అనుకూలంగా ఉంటామని, బీఆర్ఎస్‌పార్టీ ఏనిర్ణయం తీసుకున్నా పార్టీకి కట్టుబడి ఉంటామని సంపత్ తెలిపారు. జనగామలో కూడా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహాయ సహకారాలతోనే పార్టీలో ముందుకు వెళ్లుతున్నామని, ఎమ్మెల్యే గెలుపుకోసం తామంతా వెన్నంటే ఉంటామని కేసీఆర్ ఆశీర్వాదంతో ముత్తిరెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. జనగామలో అభివృద్ధి పథంలో నడిచేందుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తామంతా ఆయన వెన్నంటే ఉంటామని పేర్కొన్నారు. సమావేశంలో కౌన్సిలర్ పేర్ని స్వరూప, మార్కెట్ డైరెక్టర్ మధు, టీఆర్ఎస్ నాయకులు జూకంటి శ్రీశైలం, ఆలేటిరాజు, నిరనసంహులు, బాల్దె గణేష్, మజ్జిగ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన రోడ్డును వెంటనే క్లియర్ చేయాలని ధర్నా

## -కాలనీవాసులను పట్టించుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము: కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న జనగామ జిల్లాకేంద్రంలోని శివారుకాలనీ అయిన జీఎంఆర్ కాలనీలో ఆక్రమనకు గురైన 50ఫీట్ల రోడ్డును వెంటనే క్లియర్ చేయాలని కాలనీవాసులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ఆరుసంవత్సరాల క్రితం 60మంది సభ్యులను కలిసి గృహ నిర్మాణాలకోసం ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణంకోసం మున్సిపల్ కార్యాలయంలో వినతి చేసుకున్నామని, నిర్మాణంలో భాగంగా పలు ప్రభుత్వ బ్యాంకుల నుంచి మున్సిపల్ అధికారులు ఇచ్చిన పర్మిషన్‌తో లోన్లు పొంది గృహాలను నిర్మించుకున్నామని, నిర్మాణం అయినప్పటి నుంచి 2023వరకు మున్సిపల్‌కు సంబంధించినటువంటి అన్ని టాక్సీలు చెల్లించి జీవనం సాగిస్తున్నామని వారు తెలిపారు. 2016నుంచి కాలనీలో జీవనం సాగిస్తున్న క్రమంలో చిరుజల్లులకే ఉన్న తొమ్మిదిఫీట్ల రోడ్డు గుంతలుగా మారి నిత్యావసర సేవలు అందడం లేదని వారు వాపోయారు. కాలనీకి ఉన్న సమస్యలను అధికారులు స్పందించి వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జీఎంఆర్ కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు జెవి.ఆర్ఎన్.రెడ్డి, కార్యదర్శి బి.రఘు, కోశాధికారి షర్ఫుద్దీన్, రామచంద్రం, బండి శ్రీనివాస్, ఉప్పలయ్య, నరేష్, అనిల్‌రెడ్డి, మురళి, నర్సింహులు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## తెలుగుదేశం జెండా రేపటి తరానికి అండ

రఘునాథపల్లి, మార్చి29 ప్రభాతవార్త : టీడీపీ పార్టీ జెండా రేపటి తరాలకు అండ అని టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు బొక్కరామచంద్రయ్య అన్నారు. టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా బుధవారం మండలకేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి అతి తక్కువ సమయంలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్‌టీ.రామారావు అని కొనియాడారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే టీడీపీ 41వ ఆవిర్భావ సభకు వారంతా కలిసి తరలి వెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల మల్లేశ్, మైనార్టీసెల్ కార్యదర్శి మహ్మద్ జహంగీర్, బీసీసెల్ కార్యదర్శి ఉమ్మగోని నర్సయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, ఎస్టీసెల్ అధ్యక్షులు కెతావత్ ఈర్యానాయక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## 31న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయండి

రఘునాథపల్లి, మార్చి29 ప్రభాతవార్త :



ఎస్సీల వర్గీకరణ చేయకుండామాదిగలను మోసం చేస్తున్న బీజేపీ పార్టీని అడుగడుగునా వెంటాడుతునే ఉంటామని మహజన సోషలిస్టు పార్టీ జనగామ జిల్లా కో ఇన్‌చార్జి జేరిపోతుల సుధాకర్ హెచ్చరించారు. బుధవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని స్థానిక డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు మహజన సోషలిస్టు పార్టీ మండల ఇన్‌చార్జి సుంచు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుధాకర్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి బుద్దిచెప్పడానికే 31న జరిగే జిల్లా కలెక్టరేట్ల ముట్టడిలో మాదిగలు, ఉపకులాలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాళ్లపల్లి కుమార్, కొడిదేటి కుమార్, మచ్చఅబ్బయ్య, ఎల్లయ్య, కదారి విక్రమ్, శంకర్, వీరునాయక్, అఖిల్, నర్సయ్యపాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## సతీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు

లింగాలఘణపురం, మార్చి29 ప్రభాతవార్త :



సోషల్‌మీడియాలో యువకులు ముఖ్యపాత్ర పోషించాలని బీఆర్ఎస్‌పార్టీ సోషల్‌మీడియా కన్వీనర్, రాష్ట్ర రెడ్కో కార్పోరేషన్ చైర్మన్ అరువ సతీష్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో తన కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లంపల్లినాగేందర్, బోయిని రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్‌మీడియాలో యువకులు ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, కొత్తకొండ గంగాధర్, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, కన్నబోయిన రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనగా టీడీపీ 41 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాలకుర్తి, మార్చి29 ప్రభాతవార్త :



టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండలకేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న మాట్లాడుతూ తెలంగాణలో పటేల్‌పట్వారీ వ్యవస్థను రద్దుచేసి మండలాలు ఏర్పాటు చేసిన ఘనత ఎన్‌టీ రామారావు, తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలను ఏకం చేసి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన ఎన్‌టీఆర్ తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అణగారిన వర్గాలకు, కులాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు లభించిందని, బడుగుల బతుకుల పచ్చదనాన్ని నింపిన పార్టీ టీడీపీ అని కొనియాడారు. సమావేశంలో భిక్షపతి, భాస్కర్, గణపురం ఎల్లయ్య, పసులాది ఉపేందర్, గుగులోతు రమేష్, పోచంపల్లి యాకాంభ్రం పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

స్టేషన్‌ఘనపూర్, మార్చి29 ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 31న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి చాద ఏలియా కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం డివిజన్‌కేంద్రంలో నియోజకవర్గ కో ఇన్‌చార్జి మంద శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఏలియా మాట్లాడారు. గత 28ఏళ్లగా ఎస్సీ వర్గీకరణకోసం పోరాటం చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికే 31న జరిగే జిల్లా కలెక్టరేట్ల ముట్టడిలో మాదిగలు, ఉపకులాలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా నాయకులునలిమేల నాగరాజు, గోవిందు ఇసాక్, శ్రీధర్, గుర్రం నవీన్, మేడస్వామి, గుండెయాదగిరి, చింత ప్రభుదాస్, చింత రాజు, శ్రీనివాస్,సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ

భూపాలపల్లి, మార్చి29, ప్రభాతవార్త

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని రాష్ట్ర విధ్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణపై బుధవారం విద్యాశాఖ సెక్రటరి వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీదేవసేన ఉన్నతాధికారులతో కలసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, విధ్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రి అభినందనలు తెలిపారు. ఎప్రిల్ 3 నుండి 13 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి కలెక్టర్‌లను ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లు కుదించామని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని మంత్రి పేర్కొన్నారు. పరీక్షల నేపద్యంలో విద్యార్థుల రవాణ కోసం ప్రత్యేక ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ద వహించాలని మంత్రి ఆదేశించారు. వేసవికాలంలో పరీక్షల నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్‌లను ఆన్‌లైన్‌లో ఉంచామని, విద్యార్థులు డౌన్‌లోడ్



చేసుకోవాలని అన్నారు. హాల్ టికెట్ ఉన్న విద్యార్థులు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మౌలిక సదూపాయాలు కల్పించాలని మంత్రి అన్నారు. 10వ తరగతి పరీక్ష కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని వెళ్లటానికి వీలు లేదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు అధికంగా మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహకం, మోటివేషన్ అందించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 3651 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సురేందర్‌రెడ్డి, ఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా విధ్యాశాఖాధికారి రాంకుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా కోరారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంను బుధవారం సంబందిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలో 2021లో 51, 2022లో 75 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని దీని నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్షలో ఎస్పీ సురేందర్‌రెడ్డి, జిల్లా రవాణ అధికారి వేణు, కమీషనర్ అవినాష్, ఈఈ వెంకటేష్, ఆర్టీసీ డీఎం ప్రతీమారెడ్డి పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**కుక్కల బెడదకు పరిష్కారం**

**మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మాణం**

భూపాలపల్లి, మార్చి29, ప్రభాతవార్త

రానున్న వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటి పరిధిలోని వార్డులలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ పాలక వర్గం తీర్మానించింది. బుధవారం కౌన్సిల్ హాల్‌లో జరిగిన సమావేశంకు చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అద్యక్షత వహించగా కమీషనర్ పూజారి అవినాష్, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ మెంబర్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో భూపాలపల్లి పట్టణంలోని వివిధ వార్డులలో కొత్తగా బోర్లు వేయటంతో పాటు రిపేరులో ఉన్న వాటిని మరమ్మత్తు చేయాలని తీర్మాణం చేశారు. నీటి సమస్య ఉన్న ప్రదేశాల్లో వాటర్ ట్యాంకర్‌ల




సహాయంతో నీటిని సరఫరా చేయాలని, కుక్కల బెడద తీవ్రంగా ఉన్నందున గత సమావేశంలో అరికట్టాలని తీర్మాణం చేసినందున తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దినదినం అభివృద్ధి చెందుతున్న భూపాలపల్లి పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని, ఇందుకోసం అనువైన స్థలంను కేటాయించాలని సూచన చేశారు. పట్టణంలో మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలని, రానున్న వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మేనేజర్ స్వామి, ఇంజనీర్ రోజారాణి, ఆర్ఐ వేల్పుల భాస్కర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైన నవాబుపేట

**-హర్షం వ్యక్తం చేస్తున్న**

**అధికారులు, ప్రజలు**

చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త

నేషనల్ అవార్డు ఎంపికలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న దీన్ దాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ రాష్ట్రస్థాయి అవార్డుకు మండలంలోని నవాబుపేట గ్రామం ఎంపికైంది. ఈమేరకు మండల స్థాయి అధికారులు సోమవారం ఈవిషయాన్ని వెల్లడించారు. మండల స్థాయిలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవాలలో నవాబుపేట గ్రామ పంచాయతీ 9అంశాలలో తొమ్మిది అవార్డులను కైవసం చేసుకొని ఆదర్శంగా నిలిచింది. నవాబుపేట గ్రామం అందుకున్న చారిత్రక విజయాన్ని



అందుకుంది. అంతటితో ఆగకుండా జిల్లా అధికారులు స్పందించి జిల్లా స్థాయి అవార్డుకు సైతం ఎంపిక చేసి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా పంచాయతీ అధికారి చేతలు మీదుగా సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుచరిత రెడ్డి అవార్డులను అందుకున్నారు. నవాబుపేట గ్రామం సాధించిన అభివృద్ధి ప్రస్తుతం రాష్ట్ర స్థాయికి చేరుకోవడం అభినందనీయమని మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. మరో రెండు రోజుల్లో రాష్ట్ర స్థాయిలో జరిగే అవార్డు ప్రధాన ఉత్సవాలలో సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా-రత్నాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుచరితలు రాష్ట్ర స్థాయి అవార్డును అందుకొని ఉన్నారు. అక్కడినుండి జాతీయ స్థాయిలో అవార్డు సైతం అందుకోవాలని గ్రామస్థులు అకాంక్షిస్తున్నారు. ఏదిఏమైనా నవాబుపేట గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షాతిరేకలు వ్యక్తం అవుతున్నాయి. తమ సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

భూపాలపల్లి, మార్చి29, ప్రభాతవార్త



ఆత్మీయత సేవా సొసైటి ఆద్వర్యంలో దాతల సహకారంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి 60 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సొసైటి సభ్యులు బయ్యన మహేందర్, పైండ్ల తిరుపతి, ఆకుల కుమారస్వామి, పైండ్ల అభి తదితరులు పాల్గొన్నారు.

## కంటి అద్దాల పంపిణి

భూపాలపల్లి, మార్చి29, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని 30వ వార్డు రెడ్డికాలనీలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను పట్టణంలోని తేజస్విని గాంధీ కాలేజిలో నిర్వహిస్తుండగా కంటి అద్దాలను భారత జాగృతి జిల్లా అద్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి అందజేశారు. కంటి వెలుగు అధికారులు యూసఫ్, రాంమూర్తి, సరోజ, రమా, లావణ్య, స్వరూప, రాజేశ్వరి, స్వరూప పాల్గొన్నారు.

## ఆస్పత్రి సూపరెండెంట్‌కు సన్మానం

భూపాలపల్లి, మార్చి29, ప్రభాతవార్త



భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రి మెడికల్ సూపరెండెంట్ జీడి తిరుపతిని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక కమిటి నాయకులు డాక్టర్ యం కోమురయ్య, డాక్టర్ బొచ్చు జయపాల్, వరంగల్ అర్బన్ డాక్టర్ హిమబిందు, ఓనపాకల రాజయ్య ఆద్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, డాక్టర్ స్వేత, డాక్టర్ నవత, రాజ్‌కుమార్, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లిరూరల్, మార్చి29, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నికైంది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నిక కార్యక్రమం సీనియర్ నాయకులు పందిల్ల రమేష్, మంతెన భూమయ్య అద్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అద్యక్షులుగా ముల్కనూర్ బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మందపల్లి శ్రీధర్, గౌరవ అద్యక్షులుగ దుబ్బాక సంపత్, విజయగిరి సమ్మయ్య, ముత్యాల శ్రీనివాస్, కోశాధికారి గిద్దమూరు సుధాకర్‌లను ఎన్నుకోవటం జరిగింది.

# రోడ్లు అధ్వాన్నం

## -ఆదమరిస్తే అంతే సంగతులు

## -రోడ్ల మరమత్తులపై పట్టింపులేని అధికారులు



*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

అధ్వన్నంగా ఉన్న రోడ్లకు మరామత్తులు చేపట్టాలని గత కొన్ని నెలల క్రితం మహబూబాబాద్ పార్లమెంట్సభ్యురాలు, దిశ చైర్మన్ మాలోతు కవిత సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ రోడ్లపై పడిన గుంతలు పూడ్చిన దాఖలాలు లేకపాయే. స్వయంగా దిశ సమీక్షలో ఎంపి మాలోతు కవిత ఇచ్చిన ఆదేశాలను బేఖాతార్ చేస్తూ ఎలాంటి పట్టింపులేదనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి తొర్రూరు డివిజన్ కేంద్రం వరకు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పడగా వాటిని మరామత్తులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఇప్పటికే చిన్నచిన్న గుంతల వలన అనేకమంది వాహనదారులతోపాటు బాటసారులకు కూడా ప్రమాదాలు చొటుచేసుకున్నాయి. ఇటీవల తొర్రూరు ప్రాంతం నుండి మహబూబాబాద్ ప్రాంతానికి ఒ వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తుండగా మహబూబాబాద్ మండలంలోని అమనగల్ గ్రామ సమీపాన రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా అమనగల్-శనిగపురం మద్యలో ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలు పడి అనేక ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. జిల్లాస్థాయి రోడ్లుభవనాల శాఖ అధికారుల దృష్టికి రోడ్ల మరామత్తులపై విషయాన్ని తీసుకెళ్తే ఆ పరిధి మాది కాదంటూ అది జాతీయ రహదారిగా ఏర్ప డిందని చెబుతున్నారు. ఇలాగైతే ప్రజల ప్రాణాలు రోడ్లపై గుంతలతో పోవాల్సిందేనా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పం దిం చి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చేవిధంగా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతు న్నారు.

**-తొర్రూరు వెళ్లే రోడ్డు జాతీయరహదారి అయింది**

**-రోడ్లుభవనాలశాఖ జిల్లా అధికారి తానేశ్వర్**

మహబూబాబాద్ జిల్లాకేంద్రం నుండి తొర్రూరు డివిజన్ కేంద్రానికి వెళ్లే రహదారి ఇప్పుడు జాతీయ రహదారిగా ఏర్పడింది. మా పరిధిలో లేదు. అయినా సంబందిత అధికారులకు రోడ్డుపై పడిన గుంతల పరిస్థితులను తెలియజేస్తాం.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి



*మరిపెడ, మార్చి29, ప్రభాతవార్త*

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సర్పంచ్ జినక మణిఇద్దయ్య అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ప్రిన్సిపాల్ నారంరెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, నోట్‌బుక్స్, 4,5వ తరగతికి కోచింగ్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జినక మణిఇద్దయ్య మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. చదువుకోవాలని ఆలోచన ఉన్నవారికి పుస్తకాలు, నోట్‌బుక్‌లు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు బంద్ అవుతున్నారని, విద్యార్థులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని వారికి మేమున్నాం అంటూ రంగారెడ్డి ముందుకోచ్చి విద్యార్థులకు పుస్తకాలను బహుకరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు నారంరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జిన్నా లక్ష్మయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి



*డోర్నకల్, మార్చి29, ప్రభాతవార్త*

ప్రతిఒక్కరు బాధ్యతగా బాల్యవివాహాలను అరికట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడివో వి.అపర్ణ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో గ్రామ నిఘాకమిటీలకు పిల్లల అక్రమ రవాణ, బాల్యవివాహాల రద్దుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలల అక్రమ రవాణ, బాల్యవివాహాల నుండి మహిళలను కాపాడడంలో అందరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఎదైనా సంఘటన జరిగితే చైల్డ్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యదర్శి, సర్పంచ్, ఆశ, అంగన్వాడీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, మండల పంచాయతీ అధికారి మునివర్, ప్రాజెక్ట్ మేనేజర్ ఎర్ర శ్రీకాంత్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేశ్, శ్రీలత, శ్రీరాం, సాయిచంద్, ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములకు రక్షణ



*కురవి, మార్చి29, ప్రభాతవార్త*

గత కొంతకాలం నుండి భద్రకాళిసమేత వీరభద్రస్వామి దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అధికారులకు పిర్యాదులు అందడంతో బుధవారం మండలకేంద్రంలోని దేవాలయ భూములను ఆర్డివో కొమురయ్య, ఆలయ అధికారి సత్యనారాయణలు సర్వే నెంబర్ 78,79 భూమిలో సర్వే నిర్వహించి మిగతా సర్వే నెంబర్‌లకు హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన ర్యాలీ



*మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త*

స్వచ్ఛ సర్వేక్షన్-2023 స్వచ్ఛతోత్సవ్ ఉమెన్స్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డు కార్యక్రమంలో భాగంగా బుధవారం తడి,పొడి చెత్త వేరుచేయడం, ప్లాస్టిక్ వాడకం నిషేదంపై నిర్వహించిన అవగాహన ర్యాలీని మున్సిపల్ చైర్మన్ డాక్టార్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏరియా ఆసుపత్రి నుండి నెహ్రుసెంటర్‌వరకు నిర్వహించి మానవహారంగా ఏర్పడి పట్టణ ప్రజలందరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని, రోడ్లపై చెత్తవేయకుండా పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, కౌన్సిలర్ బొనగిరి గోపిరత్నం గంగాధర్, మెప్మా డిఎంసి విజయ, మేనేజర్ శ్రీధర్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మహిళలు చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి

*మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త*



మహిళలు మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలంటే చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని ఐసిడిఎస్ డిడబ్ల్యూ వరలక్ష్మి అన్నారు. బుధవారం ఇంద్రానగర్ కాలనీలో కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు రాక్తహీనతకు గురికాకుండా ఎండాలంటే పోషక పదార్థాలు ఉండే ఆకుకూరలు, గ్రుడ్లు, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అనంతరం 27మంది గర్భిణీలకు శ్రీమంతాలు, 27మంది పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డేబోరా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉషారాణి, మార్నేని కిరణ్, యాకన్న, పిట్టల గోపాల్, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు స్నేహబిందు, రమాదేవి, సౌమ్య, సులోచన, మహమూద, అండాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## చిరుధాన్యాలతోనే గర్భిణీ మహిళలకు ఆరోగ్యం



*మహబూబాబాద్ రూరల్, మార్చి29, ప్రభాతవార్త:*

ప్రతిరోజు అంగన్‌వాడీ సెంటర్‌లలో గర్భిణి, బాలింత, చిన్నారులకు అందించే పౌష్టికాహారంతోపాటు చిరుధాన్యాలతోనే రోగనిరోధకశక్తి మెరుగుపడుతుందని సర్పంచ్ పంజాల యాకసాయిలు అన్నారు. బుధవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శిశుమాసోత్సవాలను నిర్వహించారు. అనంతరం గర్భిణీ మహిళలకు పౌష్టిక ఆహారమైన వివిధ రకాల పండ్లు, ఇతర చిరుధాన్యాలతను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర, శ్రీలత, ఆయాలు పాల్గొన్నారు.

## టిడిపితోనే ఆత్మగౌరవం



*మహబూబాబాద్ నెహ్రుసెంటర్, మార్చి29, ప్రభాతవార్త*

ఆనాడు ఎంతోమందిలో రాజకీయ చైతన్యం తీసుకరావడమే కాకుండా అట్టడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడింది తెలుగుదేశం పార్టీ అని మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య సునిత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించి పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండపల్లి రాంచంద్రమ్మ, నాయకులు ఎండి.ఇమామ్, కారింగుల శ్రీనివాస్, ఎల్లయ్య, బిచ్చు, బొమ్మ వెంకటేశ్వర్లు, సుతారపు వెంకటనారాయణ, ప్రేమ్‌చంద్, రంజిత్, నవీన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి భవిష్యత్తుపై ఆలోచన చేయాలి



*కురవి, మార్చి29, ప్రభాతవార్త*

విద్యార్థులు భవిష్యత్తుపై ఆలోచించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరగలరని పాఠశాల ప్రధానోపాద్యాయులు డిసిఎస్ శర్మ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పదొవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థిదశలో ఇంటర్మీడియెట్ కీలకదశ అని విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుతూ తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, భద్రు, అనిల్, రవి, మంగిలాల్, రమేష్, ధర్మ, కరంచంద్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడో సారి...మానుకోట గడ్డపై గులాభి జెండా ఎగురెద్దాం

**-వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**-నాగెలుపు మీది, మీ సమస్యలను నావి : ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్**

**-పాత కొత్త లేదు అందర్నీ కలుపుకుపోతా**

నెల్లికుదురు, మార్చి 29, ప్రభాతవార్త



తెలంగాణ రథసారధి ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో ముచ్చటగా మూడో సారి...వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మహాబూబబాద్ శాశనసభ్యునిగా నా గెలుపుకోసం మీరు కృషిచేయండని, మీ సమస్యలను నావి,సమస్యల పరిష్కారం నాకు వదిలేయండని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పార్టీ శ్రేణులను ఉత్తేజ పర్చగా, పార్టీ గెలుపుకు కార్యకర్తలే పట్టుకొమ్మలని ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఓపంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నేడు తెలంగాణ పాడిపంటలతో సస్యశ్యామలం అవుతుందంటే కారణం ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. నాడు ఆంధ్రలో ఎక్కడచూసినా పచ్చని పాడిపంటలు ఉండేటివి, కానీ నేడు తెలంగాణలో బీడు భూములు, మురికితమ్ములు మొలిచే ప్రదేశాలన్నీ పచ్చని మాగాని పంటలతో కళకళలాడుతున్నాయన్నారు. మానుకోట జిల్లా ఎర్పడ్డాక ముఖ్యమంత్రి అశీస్సులతో మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాల, ఇనుగుర్తి మండలం ఏర్పాటు,త్వరలో జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల రాబోతుందన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికి ఏదోవిదమైన ప్రభుత్వ పథకాలు చేరాయన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందచేస్తున్న పథకాలు అ ఇంటికి చేరిన పథకాలను గుర్తుకు చేస్తూ ఓట్లు అడిగే హాక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీగా మనకే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ లేదని, కాంగ్రెస్ పార్టీకి దేశంలో,రాష్ట్రంలో, నియోజవకర్గంలో బాద్యత కలిగిన నాయకులే లేరన్నారు. అదే విదంగా బిజేపి పార్టీ దేవుల్లా పేరుతో మతాల మద్య చిచ్చు పెడ్తున్న పార్టీని ప్రజలకు దగ్గరకు రానివ్వరన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి కార్యకర్త వీరసైనికుల్లా పనిచేసి,మానుకోట గడ్డపై గులాభి జెండా ఎగురెద్దామని సమావేశంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలతో చేతులెత్తించి చేసిన నినాదాలు దద్దరిల్లాయి.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, సహాకారం సంఘం చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి, గుండా వెంకన్న జిల్లా రైతు కోర్డీనేటర్ భూక్య బాలాజీ, మండల కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ చైర్మెన్ పొనుగోటి రామారావు, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్‌యాదవ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, ఎంపిటీసి,సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, బీముడు,మండల కోప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,వివిద గ్రామాల సర్పంచ్‌లు బీరవెల్లి యాదగిరిరెడ్డి, కాశమల్ల పద్మ సాయిలు,ఉబ్బని అనీల్, ఎంపిటీసి వెన్నాకుల వాణి,పార్టీ నాయకులు యాసం రమేష్, వెన్నాకుల శ్రీనివాస్, రామచంద్రు,బోజ్యానాయక్‌లతోపాటు వివిద గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి రాహుల్‌గాంధీ భయం పట్టుకుంది

**-లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్**

నెల్లికుదురు, మార్చి 29, ప్రభాతవార్త



ఇటీవల యువనేత రాహుల్‌గాంధీ చేసిన భారత్ జోడోయాత్రతో యావత్తు భారతదేశ ప్రజలు రాహుల్‌గాంధీకి బ్రహ్మారథం పట్టు,ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి మోడీకి ఓడిపోతామనే భయం పట్టుకుందని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....మోడీ ఇంటి పేరు కించపర్చాడన్న కేసులో మార్చి 23న గుజరాత్‌లోని సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి జైలు శిక్ష విధించిడం,తీర్పు వెలువెడిన 24గంటలలోపే లోక్‌సభ సెక్రెటేరియేట్ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయ డాన్ని తాము తీవ్రంగా ఖండిస్తు న్నామని మండి పడ్డారు. కేవలం నిం దలకే రెండెండ్లు జైలు శిక్షపడితే. .ఇది ఏలాంటి భయంతో కూడిన కృత్రిమ చట్టమో అర్దం చేసు కొవ చ్చున న్నారు. మోడీకి రాహుల్ గాంధీ భయం పట్టు కోవ డానికే కావాలనే ఓచట్టాన్ని తీసుకొచ్చి, తెచ్చిన చట్టం తో ప్రతిపక్ష నేత గళాన్ని అణచి వేసేందుకు ప్రయత్నించారని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీకి భారతదేశం ప్రజల కోసం రాహుల్‌గాంధీ తాత జైలుకు వెళ్ళగా, కుటుంబంలో ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీలు భారత ప్రధానులుగా చేశారని మోడీకి ఈ విషయం తెలువదా..! అని, మోడీ నీకు ఏమి చరిత్ర ఉందంటే ఒక్క ఛాయ్ అమ్మిన చరిత్ర మాత్రమే నీకు ఉందని చమత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటీసి సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య,నాయకులు రత్నపురం యాకయ్య, సలుగు పూర్ణచందర్, చట్ల యాకయ్య, ఆకుల నర్సయ్య, కోంరెల్లీ, అమీర్‌ఖాన్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

దంతాలపల్లి, మార్చి29, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నతశిఖరాలను అదిరోహిస్తారని జిల్లా వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముప్పారం ఉన్నత ˇపాఠశాలలో పదొవతరగతి విద్యార్థులకు వీడ్కొలు సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి వందశాతం జిపిఏ సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రచ్చ పద్మ, ఎస్ఎంసి చైర్మన్ బండి రజిత, ఎస్ ఎంసి వైస్ చైర్మన్ సెగ్గం యాకయ్య, ఉపాద్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## నూతన ఎస్సైకి పుష్పగుచ్చం అందచేత

నెల్లికుదురు, మార్చి 29, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన కనుతుల క్రాంతి కిరణ్‌ను బుధవారం మర్యాధ పూర్వకంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బానోతు బీముడు,తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ జిలుకర యాలాద్రీ,బిఆర్ఎస్ నాయకులు దాసరి ప్రకాష్,నైనాల గ్రామశాఖ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, పులి సందీఫ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యంగా ఉంటాం

తొర్రూరు రూరల్, మార్చి29, ప్రభాతవార్త



మనచుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని స్వచోత్సవ్‌లో భాగంగా ప్రజలు, మెప్మా, మున్సిపల్ సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన ఇల్లు ఒకటే కాదు మన చుట్టూ ఉన్న పరిసరాలు బాగుండేలా చూసుకోవాలన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ కవర్లను నిషేదించడం జరిగిందని ఎవరుకూడా వాడోద్దని సూచించారు. బహిరంగ మూత్రవిసర్జన చేయరాదని, పబ్లిక్‌టాయిలెట్‌లు శుభ్రంగా ఉంచేలా మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు పట్టణాన్ని స్వచ్ఛతవైపు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ రాజు, మెప్మాసిబ్బంది విజయ, సంద్యారాణి, గిరిజ, శ్రవంతి, రజిత, ఉష, రేణుక, స్వాతి, మున్సిపల్ సిబ్బంది, స్వయంసహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 151 ఎడ్లబండ్లతో శ్రీరాములవారి వివాహానికి పాలకొరక

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి రాం మందిరం వరకు 151 ఎడ్లబండ్లతో శ్రీ రాముల వారి వివాహానికి పాల పొరక తీసుకెల్లడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఊరేగింపులో జడ్పీ చైర్మన్ పాల్గొన్నారు. రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రితేష్ రాథోడ్, లక్కారం మాజీ సర్పంచ్ మరసుకోల తిరుపతి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు అరికిల్ల అశోక్, శేషేరావ్ రాథోడ్, గోపాల్ సెట్, రాంచందర్, సాడిగే గోపాల్, స్సై రామ్‌గిరి శ్రీనివాస్, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రణాళికా బద్ధంగా వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి

## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అంకిత్

*గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త*

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అంకిత్ సూచించారు. గూడూరు మండలంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న బాలికల ఆశ్రమపాఠశాల, గూడూరులో నిర్వహిస్తున్న బాలుర ఆశ్రమ పాఠశాల, మండలంలోని మట్టెవాడలోని బాలుర ఆశ్రమ పాఠశాలలను పిఓ సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఐటిడిఎ నిధులతో పాఠశాల భవనాలు, టాయిలెట్స్ మరమ్మతుల పనులను పరిశీలించారు. పనులు పూర్తి చేయడంలో జరుగుతున్న జాప్యం పట్ల అసహనం వ్యక్తం చేసిన పిఓ త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను, ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించిన వివరాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు ఎస్ఎస్‌సి విద్యార్థుల పట్ల తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి నిత్యం విద్యార్థులకు అన్ని సబ్జక్టులపై పునఃసమీక్ష నిర్వహించాలని, విద్యార్థులు పరీక్షల పట్ల మానసిక ఒత్తిడి, ఉద్రిక్తతలను తగ్గించుకొని



ఉండే విధంగా వారు యోగా, వ్యాయామాలు చేసే విధంగా ఉపాధ్యాయులు చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం వార్షిక పరీక్షల సమయం చాలా కీలకమైనందున ఉపాధ్యాయులు విద్యార్థులతో గడుపుతూ వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. ఆశ్రమపాఠశాలల్లో ఉపయోగిస్తున్న ఆర్ఓ ప్లాంట్ల నిర్వహణ, సోలార్ వాటర్‌హీటర్లు, కంప్యూటర్ల పనితీరును పిఓ ఈ సందర్భంగా పరిశీలించారు. డార్మెటరీలు, కిచెన్‌లు, టాయిలెట్ బ్లాకులను పరిశీలించిన పిఓ వాటిని ప్రతి నిత్యం శుభ్రంగా ఉంచాలని వార్డెన్లను ఆదేశించారు. బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన ముగ్గురు బాలికలు జాతీయస్థాయి బాల సాహిత్య అకాడమీకి ఎంపిక కాగా వారికి పుస్తకాలు, ధృవపత్రాలు అందజేసారు. బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఈ తనిఖీ ప్రక్రియలో ఎటిడిఓ భాస్కర్, సర్పంచ్ రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

**సిసి రోడ్ల కోసం వినతి :** మండలంలోని మచ్చర్ల శివారు కొమురంభీంనగర్‌లో సిసి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అంకిత్‌కు విజ్ఞప్తి చేసారు. మండలంలో బుధవారం పర్యటించిన పిఓను మర్యాద పూర్వకంగా కలిసిన సుధాకర్ వినతిపత్రం అందజేసారు. వర్షాకాలం గ్రామంలో ఇబ్బందులు ఎదురవుతున్నందున సిసిరోడ్లకు మరమ్మతుల పనులు మంజూరు చేయాలని, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు సుధాకర్ తెలిపారు.

## గూడూరులో చోరి

*గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త*

పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. బస్టాండ్ పక్కనే ఉన్న ఓ మెడికల్ షాపులోకి కిటికిని ధ్వంసం చేసి చొరబడిన దొంగ చోరీకి విఫలయత్నం చేసినట్లు దుకాణ యజమాని పింగిలి శ్రీను తెలిపారు. అదేవిధంగా ఆ పక్కనే ఉన్న ఓ సైకిల్‌షాపు వెనుకభాగం నుండి వెంటిలేటర్ ధ్వంసం చేసి షాపులోకి చొరబడిన దొంగ కౌంటర్‌లో ఉన్న రూ.35వేల నగదు ఎత్తుకు వెళ్లినట్లు దుకాణ యజమాని నల్లపురి వెంకన్న తెలిపారు. కాగా భాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు.

## సిరి ధాన్యాల ప్రాధాన్యతను తెలుసుకోవాలి

*గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త*



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సిరి ధాన్యాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిడబ్ల్యుఓ వరలక్ష్మి కోరారు. మహిళాశిశు మాసోత్సవాల సందర్భంగా మండలంలోని పడమటితండా గ్రామంలో ఐసిడిఎస్ గూడూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మిల్లెట్‌మేళాలో వరలక్ష్మి పాల్గొని మాట్లాడారు. చిన్నారుల్లో పోషకాహార లోపాలను అధిగమించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రక్తహీనత సమస్యను ఎదుర్కోవడానికి పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. పారిశుద్య చర్యల పట్ల అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మేళాలో చిరు ధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం గ్రామపంచాయతి పరిధిలోని గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు సామూహికంగా నిర్వహించారు. ఈ వేడుకలో సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, సర్పంచ్ హుసేనిబాలునాయక్, సూపర్‌వైజర్ విజయకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు చిరు ధాన్యలు సాగు చేయాలి

*గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త*



అధిక పోషకాలు ఉండే చిరు ధాన్యాలను పండించేందుకే రైతులు మొగ్గు చూపాలని లోడి స్వచ్ఛంద సేవాసంస్త డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి సూచించారు. మండలంలోని భూపతిపేట రైతు వేదికలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ సిరి ధాన్యాల సంవత్సరంగా ప్రకటించారంటే ఆ ధాన్యాలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించవచ్చున్నారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రతి రైతు సిరిధాన్యాలను సాగు చేసుందుకు ముందుకొచ్చి ఇతర ప్రాంతాల రైతులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ వర్క్‌షాప్‌లో సిరి ధాన్యాలను ప్రదర్శించి వాటిపై రైతులకు అవగాహన కలిగించారు. ఈ సదస్సులో ఆదివారంపేట, కొమ్ములవంచ, కోబల్‌తండా, లైన్‌తండా, సీతానాగారం, పాల్యాతండా, లక్ష్మీపురం, తాళ్లపాటితండా, మూడుగుడిసెలతండా గ్రామాలకు చెందిన రైతులతో పాటు స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు సురేష్, క ర్ర పిచ్చిరెడ్డి, యశోద, పంచాయతి కార్యదర్శి అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యలో ప్రవేశానికి ధరఖాస్తులు

*గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త*

గిరిజన సంక్షేమ శాఖ గూడూరు ఏకలవ్య పాఠశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సోమోజి కోరారు. పాఠశాలలో 6వ తరగతిలో 60 సీట్లు, 7 నుండి 9 తరగతుల వరకు మిగిలిపోయిన సీట్ల భర్తీ కొరకు ఈ ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తుల సమర్పణకు తుది గడువు ఏప్రిల్ 20 వరకు ఉందని, ధరఖాస్తుల స్వీకరణ అనంతరం మే 7న అర్హత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సాధించిన మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని, ఏకలవ్య పాఠశాలలో మొత్తం ఆంగ్ల మాధ్యమ భోధన ఉంటుందని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## పురుగులమందు తాగిన వివాహిత ఆత్మహత్య

*గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త*

మండలంలోని లైన్‌తండా గ్రామంలో కుటుంబ గొడవల నేపథ్యంలో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన భూక్య మానస (25) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తన భర్తతో పాటు హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న మానస ఇటీవల స్వగ్రామమైన లైన్‌తండాకు చేరుకున్నారని, ఆ తర్వాత ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవలు చోటు చేసుకున్న క్రమంలో వారం రోజుల క్రితం మానస పురుగులమందు సేవించగా వెంటనే చికిత్సకై తరలించారని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిందని తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి 9 గంటల వరకు కూడా ఈ సంఘటనపై తమకు కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణి

*గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి బాలికలకు స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు మందుల ప్రవీణ్ పరీక్షా ప్యాడ్లు, పెన్నులు డొనేట్ చేసాడు. ఈమేరకు బుధవారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం చేతుల మీదుగా బాలికలకు ప్యాడ్స్ అందజేసారు. ఈ సందర్భంగా కాసిం మాట్లాడుతూ ఈ వార్షిక పరీక్షల్లో పదికి పది జిపిఎ సాధించిన వారికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నగదు పారితోషికం ప్రకటించినట్లు తెలిపారు. కాగా ఆశ్రమపాఠశాల నిర్వహణకు సహకరిస్తున్న జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసింను, ప్యాడ్లు బహుకరించిన ప్రవీణ్‌ను పాఠశాల హెచ్ఎం సాయిబాబాతో పాటు ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

తీగలవేణిలో.....

మండలంలోని తీగలవేణి జెడ్పీ ఉన్నతపాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్నులు, ఎరైజర్లు మొదలైన సామాగ్రి అందజేసారు. ఈమేరకు బుధవారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణారెడ్డి చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు పంపిణి చేసారు. కార్యక్రమంలో హెచ్ఎంలు భిక్షపతి, నమ్మాళ్వార్‌స్వామిలతో పాటు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష కిట్లు వితరణ

*కొత్తగూడెం టౌన్, మార్చి 29 - ప్రభాతవార్త:*




ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక బూడిదగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను బుధవారం పంపిణీ చేశారు. పరీక్ష ప్యాడ్, పెన్నులు, జామెట్రీ బాక్సులను అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ లడ్డు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామేశ్వరరావు, బాలరాజు, శైలేష్, సంజయ్, రిషికేష్, అమరేందర్, హీమన్, రాజేష్‌లు పాల్గొన్నారు.

## మొక్కల రాజశేఖర్‌కు సన్మానం

*కొత్తగూడెం టౌన్, మార్చి 29 - ప్రభాతవార్త:*

ప్రకృతిని పరిరక్షించాలని పరితపిస్తూ హరిత దీక్షను చేపట్టి, గత వెయ్యి రోజుల నుంచి ప్రతీ రోజు మొక్కలు నాటుతున్న రాజశేఖర్ మార్గం అనుసరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. మొక్కల రాజశేఖరన అభినందన సభను పురస్కరించుకొని బుధవారం రాత్రి స్థానిక బస్టాండ్ సమీపంలోని ప్రకృతి ఆశ్రమంలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. సొంత ఖర్చులతో రోజు ఒక మొక్కను నాటుతూ దాని బాగోగులు చూస్తూ జియో ట్యాగింగ్ చేయడం అభినందనీయమని అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు కేహెచ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు, కలవల చంద్రశేఖర్, బత్తుల కృష్ణయ్య, మొక్కల వెంకటయ్య, ఎర్రా కామేష్, కల్లోజి శ్రీనివాస్, సుగుణారావు, గుండపనేని సతీష్, శంకర్, మల్లెల రామనాథం, వెంకట్, బాలు, శిరీషా, రత్నకుమారి, పిల్లి రాజేశ్వరరావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు

**ములుగు రూరల్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఏర్పడినప్పటినుండి అక్రమ మట్టి తవ్వకాలు విపరీతంగా పెరిగి కొంతకాలంగా కొందరు మట్టి వ్యాపారం చేస్తూ అధికారుల అండదండలతో ఏకంగా ప్రొక్లైనర్ల(జెసీబీ)ను ఉపయోగించి ములుగు పట్టన పరిధి మదనపల్లి గ్రామంలో చెరువును అనుకొని ఉన్న రెవెన్యూ భూములను తమ ఇష్టా రీతిలో తవ్వుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా పర్యావరణానికి కాలుష్యం కలిగే విధంగా భూగర్భ జాలలకు అంతరాయం కలిగిస్తూ భారీ ఓపెన్ కాస్ట్ బొగ్గు బావులను మరిపించే విధంగా ఇష్టం వచ్చిన రీతిలో పెద్ద పెద్ద మిషనరీస్ ప్రొక్లైన్లను(జేసీబీ) ఉపయోగించి లెక్కకు మించి ప్రమాదకరంగా గుంతలు తవ్వకాలు జరుపుతూ మైనింగ్ శాఖకు చెల్లించే రాయల్టీ గీయాల్టి జాంతానై అన్నట్లుగా ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్నారు. ఇదంతా జిల్లా కేంద్రానికి కూతవేటు దూరం సుమారు 2 కిలోమీటర్లలోనే పగలు రాత్రి తేడా లేకుండా తవ్వకాలు జరుపుతూ దాదాపు కొన్ని మీటర్ల లోతులో ఒక సక్రమమైన పద్దతి లేకుండా భారీ ఎత్తు పల్లాలుగా దేనికి పనికి రాకుండా విలువైన భూములను లొందలుగా మార్చుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాలను స్థానిక ఎమ్మార్వోను కొన్ని సందర్భల్లో వివరణ కోరగా మేము ప్రభుత్వ కార్యాలయాలకు మట్టి తరలించుటకు పర్మిషన్ ఇచ్చామని తెలియజేసిన సందర్భాలు సైతం లేకపోలేదు. అసలు ఈ మట్టి ఆ అధికారులు పర్మిషన్ ఇచ్చిన కార్యాలయ ప్రదేశాల్లో పోస్తున్నారా? లేక మరెక్కడైన పోస్తున్నారా? అని ఆ4 వాహనాలు ఎక్కడ పోస్తున్నారోనని అక్కడికి వెళ్లి చూడగా ప్రైవేట వ్యక్తులకు చెందిన ప్రదేశాలలో పోస్తూ అధికారులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారా? లేక వారికి తెలిసే జరుగుతుందా ఈ వ్యవహారం అంతా అన్నట్లుగా చూసేవారు చర్చించుకోవడం గమనార్హం. సంబంధిత మైనింగ్ శాఖ అధికారులను ప్రశ్నించగా అది రెవెన్యూ శాఖకు చెందిన ల్యాండ్ కనుక వారే చూసుకుంటారు అంటూ తప్పించుకునే మార్గాలు చూస్తున్నారు. అప్పుడప్పుడు నిమిత్తమాత్రంగా తక్కువ సందర్భాలలో తవ్వకం దారులపై తూతూ మంత్రంగా దాడులు జరిపి తక్కువ మొత్తంలో జరిమానాలు విధిస్తూ ప్రభుత్వ ఖజానాకు చేరే ధనాన్ని పక్కదారి పట్టిస్తున్నారా? అన్నట్లుగా ఉంటుంది. మైనింగ్ శాఖ వారి వ్యవహార శైలి ఇది ఇలా ఉంటే. మట్టి తరలించే వాహనాల(డంపర్ల)కు రాకపోకలు జరుపుతున్నా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు కానీ, పోలీసులు కానీ స్పందించి అధికారుల మట్టి తవ్వకందారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూసి సమాజసేవలో పాటుపడతారని ప్రజలు కోరుతున్నారు.





# కేయూ పరిపాలన భవనంపై విద్యార్థుల దాడి





(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష పత్రాలు లీకు కావడం, పరీక్షలను రద్దుచేయడం సంగతి తెలిసిందే. ఐతే విద్యార్థులు కేయూ క్యాంపస్‌లో బుధవారం తలపెట్టిన విద్యార్థి జేసీ ఆధ్వర్యంలో విద్యార్థి గర్జన సభ నిర్వహణకు కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులు ముందుగా మాటమాత్రంగా అనుమతిని ఇచ్చినట్లే ఇచ్చి తిరిగి అనుమతి లేదని మాటమార్చారని అధికారుల వ్యవహార శైలికి నిరసనగా బుధవారం పెదనఎత్తున నిరుద్యోగ యువకులు విద్యార్థులు ప్రధాన పరిపాలన భవనం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో ప్రధానంగా విద్యార్థులు తలపెట్టిన బహిరంగ సభకు అనుమతి మంజూరు చేయాలని విద్యార్థులు పెద్దఎత్తున కార్యక్రమాలు అధికారులకు వ్యతిరేకంగా చేపట్టారు. ఐతే విద్యార్థులు తలపెట్టిన బహిరంగ సభకు అనుమతి మంజూరు చేయాలని అధికారులు కోరగా ఎందుకు సహకరించడంలేదనే ఆవేశంతో విద్యార్థులు ఒక్కసారిగా పరిపాలన భవనం మొదటిగేటు ధ్వంసం చేసి గేటుకు ఇరుపక్కల ఉన్న అద్దాలను ధ్వంసం చేశారు. అక్కడే ఉన్న పూల కుండీలను పగులగొట్టారు. కొంతమంది విద్యార్థులు పరిపాలన భవనం ఎక్కి నిరసన చేసేందుకు ప్రయత్నించారు. అనుమతి మంజూరు చేయకపోతే పరిపాలన భవనం ఎక్కి ఆత్మహత్య చేసుకుంటామని విద్యార్థులు హెచ్చరించడంతో సంఘటన స్థలానికి పెద్దఎత్తున పోలీసులు చేరుకుని విద్యార్థులను అరెస్టు చేసేందుకు యత్నించగా విద్యార్థులు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. విద్యార్థుల అక్రమ అరెస్టుకు నిరసనగా విద్యార్థులుపెద్దఎత్తున అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల జేసీ నాయకులు మాట్లాడుతూ కేయూ అధకారులు ప్రభుత్వానికి అడుగులు మడుగులు ఒత్తుతున్నారని విద్యార్థుల న్యాయంగా ప్రజాస్వామ్యబద్దంగా నిర్వహించుకునే సమావేశానికి ముందుగా అనుమతి ఇచ్చి ఆతరువాత లేదని ఉపకులపతి చెప్పడం విద్యార్థుల పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి బట్టబయలైందన్నారు. కేయూ ఉపకులపతి ప్రభుత్వ కార్యకర్తగా పనిచేస్తున్నాడని, విద్యార్థులకు మాట్లాడే హక్కు లేకుండా నిరసన దేశ హక్కుల లేకుండా 30లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష పత్రాల లీకేజికి వ్యతిరేకంగా నిర్వహించుకునే బహిరంగ సభకు అనుమతి మంజూరు చేయకపోవడం వల్ల నిరసన తెలియచేసేందుకు పరిపాలన భవనం ముందుకు వస్తే తమపై పోలీసులచే దాడి చేయించారని విద్యార్థిసంఘాల నాయకులు తెలిపారు. ఏదైమైనా ప్రజాస్వామ్య బద్ధంగా విద్యార్థులునిర్వహించుకునే బహిరంగసభకు అనుమతి మంజూరు చేయకపోవడం విద్యార్థులపైకి పోలీసులను ఉసిగొలిపి అక్రమ అరెస్టు చేయడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాగం ఆడుతుందని, ఇప్పటికైనా కేయూ అధికారులు తమ విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రజాస్వామ్యంలో మాట్లాడే మక్కులేకుండా చేసున్నన్న అధికారులకు తగిన బుద్దిచెపుతామని విద్యార్థిసంఘాల నాయకులు హెచ్చరించారు.



# దేశానికి పల్లెలే పట్టుకోమ్మలు

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, మార్చి 29, ప్రభాతవార్త**



దేశానికి పల్లెలే పట్టుకొమ్మలాంటివని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరుచేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని చింతపల్లి, సోమారం గ్రామాలలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే అయ్యానని, సిఎం కేసీఆర్ కృషితో రాష్ట్రానికి మంత్రి అయ్యానని గ్రామాలను అభివృద్ధి చేసే అరుదైన అదృష్టం నాకు కలిగిందన్నారు. ప్రతి గ్రామానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధిచేయడం జరుగుతుందని, మహిళలు, యువత ప్రగతిపై ప్రత్యేకదృష్టిసారిస్తూ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేయాలని అన్నారు. గ్రామీణప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అందుకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. గ్రామాలల్లో బీఆర్ఎస్‌పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శ్రమించి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి ఉషాదయాకర్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేఎప్పుడు పరిహారం ఎన్నడు

(మొదటి పేజీ తరువాయి..)

అయితే అసలు సర్వేచేస్తేగదా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేది మహబూబాబాద్ జిల్లాలో ని అనేక చోట్ల అదికారులు నష్టపరిహారం అంచనాను తూతూమంత్రంగానే కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉండగా కొన్నిచోట్ల అదికారులు పంటనష్టపోయిన ప్రాంతాలవైపుగా రావడంలేదని అదికారులు వచ్చిసర్వేచెయ్యాలని ఆందోళనలు కూడా చేస్తున్నప్పటికి ఏలాంటి చలనం కన్పించకపోవడంతో పంటనష్టపోయిన రైతులు తీవ్రఆందోళనలో ఉన్నారు. ప్రదానంగా ఏజెన్సీలో 80శాతం రైతులు మొక్కజొన్న మిగిలిన పంటమిర్చి వెయ్యగా గాలివాన రావడంతో మొక్కజోన్న పూర్తిగా నేల మట్టం అయ్యి పనికిరాకుండా పోయ్యింది.ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం వస్తే ఎంతోకొంత చేదోడుగా ఉంటుందని అనుకుంటే అసలు ఇప్పటివరకు అదికారులు ఎవ్వరూ వచ్చితమ పంటనష్టంను అంచనావేసిందిలేదు. ఇగ వస్తరోఅనుకుంటే అడ్రస్సే లేరని ప్రభుత్వమే తమ పంట నష్టంను అంచనా వెయ్యవద్దనిఏమైనా చెప్పిందా అనే అనుమానాలు వస్తున్నాయని బయ్యారం మండలం అల్లిగూడెంకు చెందిన నాగేశ్వరావు అనే రైతు ఆవేదనతో చెప్పాడు.ఇదే మండలంలోని కంబాలపల్లి ప్రాంతంలోకూడా పంటనష్టంనసర్వేచెయ్యలేదు.వందివంపుల గ్రామంలో వందల ఎకరాల మొక్కజొన్నపంటకు నష్టం జరగగా ఏ అదికారి ఈ గ్రామంవైపుగా చూడలేదు. దీంతో అగ్రామంలోని మహిళా రైతులు అదికారులు వచ్చిసర్వేచెయ్యాలని కోరుతూ గ్రామంలో నిరన కార్యక్రమం చేపట్టారు.అల్లిగూడెంలో కూడా వందల ఎకరాల పంటనష్టం జరిగింది కాని ఎవవరూ రాలేదు. ప్రదానంగా ఏజెన్సీలోని గిరిజనులకు ప్రదాన పంట మొక్కజొన్న పంటయే, అ పంట పూర్తిగా దెబ్బతినటంతో ప్రభుత్వ సహాయంకోసం ఎదురుచూస్తున్నారు ఇప్పటికైనా జిల్లాకలెక్టర్ స్పందించి ఇంకా సర్వేచెయ్యని పంటనష్టంను వెంటనే సర్వేచేసేవిదంగా చర్యలుచేపట్టాలని కోరుతున్నారు.

### సర్వేకు నోచుకోనివి పూర్తిగా ఆదివాసీలవే

గిరిజన మంత్రి ,గిరిజన ఎంపి, గిరిజన ఎమ్మెల్యే, గిరిజన జడ్‌పిచైర్మన్,ఇంకా అదికారులుకూడా ఉన్నారు కాని ఇప్పటికి పంటనష్టపోయిన రైతుల వద్దకు ఎందుకు పోలేదు నష్టపరిహారం అంచనా ఎందుకు ఇవ్వలేదు అని ఒక్కగిరిజన ప్రజాప్రతినిది కూడా అడగలేదని ఒకవేళ్ల అడిగి ఉంటే నష్టపరిహారం అంచనా వెయ్యడానికివచ్చెవారని కాని నేటికి తమ గ్రామంవైపుగా రాలేదని వందివంపుల గ్రామ ఆదివాసీ గిరిజనులు తెలిపారు.తమ గ్రామంలో 100శాతం ఆదివాసీలమే ఉన్నాం. అయినా అదికారపార్టీ ప్రతిపక్ష నేతలు ఎవ్వరూ కూడా స్పందించిలేదు.అందుకే బుదవారం తమ గ్రామంలోనే నిరసన తెలిపామని ఆదివాసి మహిళా రైతులు తెలిపారు.

